సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
శనివారం 26, అక్టోబర్ 2024 పేజీలు - 8

# స్వర్ణగిరిలో ఘనంగా "స్వామి వారి కల్యాణమహోత్సవం"



భువనగిరి, మేజర్‌న్యూస్ ః స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో స్వామి వారి కల్యాణమహోత్సవంను అర్చక స్వాములు ఘనంగా నిర్వహించారు. భక్తులు అధిక సంక్యలో పాల్గోని స్వామి వారి ఆశ్సీసులను అందుకున్నారు. ఉదయం 10ః30 నిమిషాల నుండి 12 గంటల వరకు శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని పట్టు పీతాంబరాలు ధరింప జేసి సువర్ణభరిత వజ్రాభరణాలతో సుగంధ భరిత పుష్పమాలలతో అలంక రించారు. అకిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని, శోభిత స్వర్ణాభరణలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయ మానంగా అలంకరించి సహస్ర నామార్చన సేవను ఘనంగా భక్తుల మధ్య నిర్వహించారు.

# శ్రీశైలం పై భాగంలో తగ్గుముఖం పట్టిన వరద నీరు

## సాగర్లో 12 క్రస్ట్ గేట్ల ద్వారా దిగువకు నేటి విడుదల



నాగార్జునసాగర్, మేజర్‌న్యూస్ : శ్రీశైలం జలాశయం పై భాగంలో వర్షాలు తగ్గుముఖం పట్టడంతో నాగార్జునసాగర్‌కు వచ్చే వరద నీరు క్రమంగా తగ్గుతూ వస్తుంది. దీంతో శుక్రవారం సాయంత్రం సమయానికి నాగార్జునసాగర్ జలాశయానికి 1,45, 136 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతుందని సాగర్ ప్రాజెక్టు అధికారులు తెలిపారు. దీంతో నాగార్జునసాగర్ ప్రాజెక్టు 12 రేడియల్ క్రస్ట్ గేట్లను ఐదు అడుగుల మేరకు పైకి ఎత్తి 96,324 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నామని అధికారులు తెలిపారు. ప్రస్తుతం నాగార్జునసాగర్ ప్రాజెక్టు జలాశయం నీటిమట్టం 590 అడుగులకు గాను తాజాగా 589.30 అడుగుల నీటిమట్టం నిలువ ఉంది. ఇది 312 టీఎంసీలకు గాను ప్రస్తుతం 309. 9 5 3 4 టిఎంసిలకు సమానం. రైట్ కెనాల్ ద్వారా 10,120 క్యూసెక్కుల నీటిని, లెఫ్ట్ కెనాల్ ద్వారా 61 73 క్యూసెక్కుల నీటిని, 12 క్రస్ట్ గేట్ల ద్వారా 96,324 క్యూసెక్కుల నీటిని, ఎస్ఎల్‌పిసి ద్వారా 200400 క్యూసెక్కుల నీటిని మొత్తంగా కలిపి 1, 45,136 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నామని అధికారులు పేర్కొన్నారు. కాగా ప్రస్తుతం శ్రీశైలం జలాశయం నుండి నాగార్జునసాగర్ జలాశయానికి 1,45,136 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది అని వారు తెలిపారు. కాగా కృష్ణా నది పరివాహక ప్రాంతంలో వర్షాలు తగ్గుముఖం పట్టిన కారణంగా సాగర్ ప్రాజెక్టు జలాశయానికి వచ్చే వరద నీరు తగుముఖం పడుతున్నట్లు తెలుస్తుంది.

# 150 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ తోటలు పెంచేందుకు రైతులను ప్రోత్సహించాలి

## జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి






*నల్గొండ జిల్లా బ్యూరో*

నవంబర్ 10 లోపు ప్రతి వ్యవసాయ విస్తరణ అధికారి తన పరిధిలో కనీసం 150 ఎకరాలలో ఆయిల్ ఫామ్ తోటలు పెంచేందుకు రైతులను గుర్తించి డీడీలు చెల్లించేలా చూడాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయావరణంలో ఉన్న ఉదయాదిత్య భవన్‌లో ఆయిల్ పామ్ తోటల పెంపకం పై ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. మండల వ్యవసాయ శాఖ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, ఉద్యాన అధికారులు, మైక్రో ఇరిగేషన్ జిల్లా కోఆర్డినేటర్లు, పతంజలి ఫుడ్ ఫీల్డ్ స్టాఫ్ హాజరైన ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆయిల్ పామ్ తోటలను పెంచడం రైతులకు ఒక మంచి అవకాశం అని, ఈ పంటలు వేసిన రైతులు ఎట్టి పరిస్థితులలో నష్టపోయేది ఉండదని, అలాగే ఆయిల్ పామ్ తోటలు సాగు చేయడం సులభమని, పంట వచ్చిన తర్వాత కొంటారో లేదో అన్న అనుమానం అవసరం లేదని, ప్రభుత్వం ముందే ఆయిల్ పామ్ తోటలు పండించిన రైతులతో ఒప్పందం కుదుర్చుకొని, ధరను సైతం ప్రభుత్వమే నిర్ణయిస్తుందని తెలిపారు. ఇదివరకే నల్గొండ జిల్లాలో 10, 000 ఎకరాలలో ఆయిల్ పామ్ తోటలను పండించడం జరుగుతు న్నదని, వ్యవసాయ విస్థరనాధికారులు, రైతులు మరి కొంచెం కష్టపడి మరో 15000 ఎకరాలలో ఆయిల్ పామ్ పండిస్తే సంక్రాంతి నాటికి జిల్లాలో ఆయిల్ పామ్ కంపెనీ ఎక్కడ పెట్టాలో ప్రణాళిక సిద్ధం చేస్తామని తెలిపారు. అందువల్ల వ్యవసాయ విస్తరణ అధికారులు వారి పరిధిలో కనీసం 150 ఎకరాలలో ఆయిల్ పామ్ తోటలు పెంచేందుకు నవంబర్ 10లోగా గుర్తించడమే కాకుండా, రైతుల ద్వారా డిడీలు చెల్లించేలా చూడాలని అన్నారు. వర్షాల కారణంగా ధాన్యం కొనుగోలు కొంచెం మందగించిందని, ఈ నెల 26 తర్వాత ధాన్యం కొనుగోలను వేగవంతం చేయాలని వ్యవసాయ అధికారులను ఆయన ఆదేశించారు. ముఖ్యంగా సన్నధాన్యా నికి ప్రభుత్వం 500 రూపాయల బోనస్‌ను నిజమైన రైతులకే అందే విధంగా చర్యలు తీసుకోవాలని, జనవరి 1 నుండి రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం సరఫరా చేయనున్నట్లు తెలిపారు. అందువల్ల సన్నధాన్యాలకు ప్రత్యేక కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని, అందులో వెరైటీల వారిగా సన్నధాన్యాన్ని కొనాలని చెప్పారు. ధాన్యం అమ్మిన రైతులకు, పత్తి రైతులకు తక్షణమే వారి అకౌంట్లో డబ్బులు జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. రుణమాఫీ విషయంలో వ్యవసాయ అధికారులు బాగా పనిచేయడం పట్ల ఆయన అభినందిస్తూ ఇంకా రుణమాఫీ కావలసిన రైతులకు రుణమాఫీ అయ్యేవరకు జాగ్రత్తగా ఉండాలని అన్నారు. ఈ విషయంలో వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రభుత్వానికి చెడ్డ పేరు రాకుండా చూసుకోవాలన్నారు. జిల్లా ఉద్యానశాఖ అధికారి సాయిబాబా, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రవణ్, ట్రైనర్ సుబ్బారావు తదితరులు హాజరయ్యారు.

# భయపెట్టిస్తున్న అతిసార

- చింతలపాలెం గ్రామానికి జిల్లా యంత్రాంగం
- ట్యాంకర్ల ద్వారా త్రాగునీరు సరఫరా
- గ్రామ మొత్తం అతిసారా పై ప్రత్యేక సర్వే



చింతలపాలెం, మేజర్‌న్యూస్ : చింతలపాలెం మండల కేంద్రంలో డయేరియా క్రమం క్రమంగా విస్తరిస్తుంది. ఈ నేపథ్యంలో కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా అధికార యంత్రం కదిలింది. గత కొన్ని రోజులుగా గ్రామంలో అతిసార విజృంభిస్తుండడంతో పాటు డయేరియా లక్షణాలతో గురువారం గంటల వ్యవధిలోనే ఇద్దరు మృతి చెందారు. గ్రామంలో నీరు కలుషితమైందని తెలిసిన అధికారులు బయటకు వెల్లడించడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అధికారులు తీవ్ర నిర్లక్ష్యంతో వ్యవహరిస్తున్నారని ప్రాణాలు పోతున్న అధికారులు చోద్యం చూస్తున్నారని విమర్శిస్తున్నారు. కాగా కలెక్టర్ ఆదేశాలతో జిల్లా పంచాయతీ అధికారులు, ఆర్ డబ్ల్యూఎస్ అధికారులు, జిల్లా వైద్య అధికారులు గ్రామంలో పర్యటించారు. జడ్పీ సీఈవో అప్పారావు, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో కలిసి గ్రామంలో నీటి సరఫరాకు ఉపయోగిస్తున్న 36 బోరు పాయింట్లను గుర్తించారు. వాటిలో అతిసార ప్రభావిత ప్రాంతాల్లో ఉన్న బోరు పాయింట్లను సీజ్ చేసి మిషన్ భగీరథ ద్వారా నీటి సరఫరాకు ప్రయత్నించగా గ్రామంలో మిషన్ భగీరథ పైపులు మొత్తం లీకేజీలు ఏర్పడి ప్రస్తుతం నిరుపయోగంగా మారాయి. దీంతో ప్రత్యామ్నాయంగా వాటర్ ట్యాంకుల ద్వారా నీటి సరఫరా చేసేందుకు ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా జడ్పీ సీఈవో అప్పారావు మాట్లాడుతూ గ్రామంలో మిషన్ భగీరథ వ్యవస్థ సక్రమంగా లేదని దీనిపై పూర్తి నివేదిక ప్రభుత్వానికి నివేదిస్తానని తెలిపారు. గ్రామంలో మొత్తం నీటి నమూనాలు సేకరిస్తామని అన్నారు. ఈ సందర్భంగా ఆయన వెంట ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు ఎస్ఈ వెంకటేశ్వర్లు, ఈఈలు అరుణాకర్ రెడ్డి, శ్రీనివాస్, డీఈలు అభినయ్, నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

***ప్రభుత్వ వైద్య అధికారుల నిర్లక్ష్యం***
***ప్రైవేట్‌కు అతిసార బాధితులు***

గ్రామంలో అతిసార విజృంభిస్తున్న ప్రభుత్వ వైద్య అధికారుల నిర్లక్ష్యంతో అతిసార బాధితులు ప్రైవేటు ఆసుపత్రుల

మిగతా 2లో

# ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించుటకు కృషి

## - కలెక్టర్ హనుమంత్ కే.జండగే



వివరాలు 2లో

# స్టోన్ క్రషర్ల పై చర్యలు తీసుకోండి



బొమ్మలరామారం, మేజర్‌న్యూస్ : మండలంలోని స్టోన్ క్రషర్‌లపై చర్యలు తీసుకోవాలని తహశీల్దారు కార్యాలయంలో శుక్రవారం తహశీల్దారు శ్రీనివాసరావుకు సీపీఐ పార్టీ తరపున వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి బొలగాని సత్యనారాయణ, మండల కార్యదర్శి అన్నమైన వెంకటేష్ మాట్లాడుతూ క్రషర్ల ధాటికి ఇండ్లు దెబ్బతింటున్నాయని అన్నారు. బోరుబావులు పూడిపోతున్నాయని, క్రషర్‌లారీల ధాటికి రోడ్లన్ని దెబ్బతిన్నాయని అన్నారు. పొల్యూషన్‌భారిన మండలాన్ని మైనింగ్, రెవెన్యూ అధికారులు తగు చర్యలు తీసుకొని ప్రజలను కాపాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జ్యోతి, లావణ్య, జయమ్మ పాల్గొన్నారు.

# భయపెట్టిస్తున్న అతిసార

*(మొదటిపేజీ తరువాయి)*

వైపు మొగ్గు చూపుతున్నారు. బాధితులకు సకాలంలో మెరుగైన చికిత్సకు అందించడంలో నిర్లక్ష్యం చూపించడంతో బాధితులు ప్రాణాలు కోల్పోవాల్సివస్తుందని ప్రజల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డయేరియా లక్షణాలతో గొంగిరెడ్డి శేషరెడ్డి (43), చింతల వీరభద్రి (74) గురువారం మృతి చెందిన సంగతి విధితమే. అతిసార బాధితులు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాలంటేనే హడలెత్తిపోతున్నారు. దీంతో డిఎంహెచ్‌వో కోటాచలం శుక్రవారం చింతలపాలెం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపును సందర్శించారు. ఈ సందర్భంగా అతిసారతో బాధపడుతున్న వారి నుండి రక్తపు నమూనాలను, స్టూల్ శాంపిల్ ను సేకరించాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఆశా కార్యకర్తలతో సమగ్ర సర్వే నిర్వహిస్తున్నామని, కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగాలని ప్రజలకు అవగాహన కల్పించాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులతో, పంచాయతీరాజ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వెంట డిప్యూటీ డిఎంహెచ్‌ఓ నిరంజన్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం సాయంత్రం డిస్టిక్ సర్వేలను ఆఫీసర్ నాజియా మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 16 నుండి ఇప్పటివరకు 42 అతిసార బాధితులను చికిత్స అందించామని తెలిపారు. ఈనెల 22న తీసుకున్న నీటి నమూనాలలో ఒక్క బోరు మినహా మిగతావి పూర్తిగా నీరు కలుషితమైందని. బాధితులు ఒకటి రెండు విరోచనాలు అయిన వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్లను సంప్రదించాలని కోరారు.

# ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించుటకు కృషి

## – కలెక్టర్ హనుమంత్ కే.జండగే

భువనగిరికలెక్టరేట్ మేజర్‌న్యూస్ఃరాష్ట్ర కాంగ్రేస్ ప్రభుత్వం అన్ని ప్రభుత్వ బడులలో విద్యార్ధులందరికి యూనిఫామ్స్,టెక్స్‌బుక్స్ అందించడం జరుగుతుందని అదేవిదంగా విద్యార్ధులందరికి నాణ్యమైన విద్యను అందించుటకు కృషి చేస్తున్నట్టు జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జండగే అన్నారు. ఈ సందర్బంగా భువనగిరి పట్టణంలోని ప్రభుత్వ ప్రాధమిక పాఠశాల నె.3 లో నవభారత్ యూత్ అసోసియోషన్ ఆద్వర్యంలో సుమారుగా 70 విద్యార్ధులకు షూ పంపిణి కార్యక్రమమును ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిధిగా జిల్లా కలెక్టర్ పాల్గోని విద్యార్ధులకు అందించి మాటలాడుతు పేద విద్యార్ధులకు సేవా భావంతో ముందుకు వచ్చి షూ అందించిన నవభారత్ యూత్ అసోసియోషన్ సభ్యులను అభినందించారు. అనంతరం మాటలాడుతు జిల్లా విద్యార్ధులకు నాణ్యమైన విద్యను అందించడానికి 270 మంది నూతన ఉపాధ్యాయులను ఇవ్వడం జరిగినదని తెల్పారు. ఇటివల రాజపేట మండలంలో ప్రభుత్వ పాఠశాలకు ప్రైవేట్ పాఠశాల నుండి 5 విద్యార్ధులు జాయిన్ అయినందుకు తనకు చాలా సంతోషం కలిగినదని తెల్పినారు. పాఠశాలలో శానిటేషన్ ను మంచిగా చూసుకోవాలని ఆదేశిం చారు. ఈ కార్యక్రమములో జిల్లా గ్రామీణాభివృది అధికారి నాగిరెడ్డి, యువజన క్రీడల అధికారి ధనంజనేయులు,వార్డు కౌన్సిలర్ ఊదరి లక్ష్మి,యంఈవో నాగవర్ధన్ రెడ్డి,ఎచ్ఎం భాస్కర్,చైర్మన్ కరణ్, రమణ తదితరలు పాల్గోన్నారు.

# ఇంటిగ్రేటెడ్ కళాశాలను చందూరుకు తరలించాలి

## – ఉద్యమకారుడు మహేష్ గాడ్సే



చండూర్, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల కాలంలో తెలంగాణలోని 28 ఇంటిగ్రేటెడ్ కళాశాలకు ప్రభుత్వం మంజూరు చేసింది. అందులో భాగంగా మునుగోడు నియోజకవర్గంలోని ఇంటిగ్రేటెడ్ కళాశాల మునుగోడు మండలంలోని కల్వకుంట్ల గ్రామంలో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఆ రోజు నుంచి మర్రిగూడ మండలం లెంకలపల్లి గ్రామానికి చెందిన సామాజిక ఉద్యమకారుడు (యూట్యూబర్) మహేష్ గాడ్సే ఇంటిగ్రేటెడ్ కళాశాలను కల్వకుంట్ల గ్రామం నుండి చండూర్ మండలానికి తరలించాలనీ మొదట లెంకలపల్లి గ్రామంలో ఫ్లెక్సీని ఏర్పాటు చేశారు. కొంతమంది నాయకులు తొలగించడంతో సమస్య జటిలమైంది. అంతటితో ఆగకుండా ఇంటిగ్రేటెడ్ కళాశాలను చండూరు మండలానికి తరలించాలని నినాదాలతో కూడిన ఫ్లెక్సీని చండూర్ చౌరస్తాలో ఏర్పాటు చేశారు. గురువారం రాత్రి కొంతమంది దుండగులు ఫ్లెక్సీ తొలగించడంతో మనస్థాపానికి గురై వెంటనే ఉద్యమకారుడు చండూరు చౌరస్తాలో ఆందోళనకు దిగారు. ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచించి చండూరు మండల కేంద్రాల్లో ఇంటిగ్రేటెడ్ కళాశాలను నిర్మించాలని పట్టుబట్టారు. ప్రాణం ఉన్నంత వరకు ఇంటిగ్రేటెడ్ కళాశాల కోసం ఉద్యమం చేపట్టనున్నట్లు మహేష్ గాడ్సే విలేకరుల ముందు తమ గోడును వినిపించారు. ధర్నాకు బిజెపి పట్టణ పార్టీ ఆధ్వర్యంలో సంఘీభావం వ్యక్తం చేశారు. ధర్నా చేపడుతున్న సందర్భంలో స్థానిక శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అనుచరులు ఆందోళన చేపట్టాలని చూసినప్పటికీ, పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని రోడ్డు పక్కకు ధర్నా చేపట్టాలని ఆందోళనకారులకు ఆదేశాలు జారీ చేయడంతో సమస్య సద్దుమణిగింది. ఉద్యమకారులు అమరవీరుల స్థూపం వద్ద టెంట్ వేసుకుని ప్ల కార్డులతో నిరసన దీక్షను చేపట్టారు. ఆందోళనకారులు అమరవీరుల స్థూపం వద్ద శాంతి యుతంగా ధర్నా చేపట్టారు. మహేష్ గాడ్సే మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గంలో 15000 మంది విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్నారని పేద విద్యార్థులకు విద్యను అందుబాటులో ఉండాలని ఉన్నారు. మహేష్ గాడ్సే ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. చండూర్ మండల కేంద్రానికి ఇంటిగ్రేటెడ్ కళాశాల వచ్చేంతవరకు ఉద్యమాన్ని ఆపేది లేదంటూ శుక్రవారం మహేష్ గాడ్సే చండూర్ మున్సిపల్ కేంద్రంలో చౌరస్తాలో ధర్నా పెట్టారు. ధర్నా కార్యక్రమానికి బిజెపి పట్టణ అధ్యక్షులు పందుల సత్యం, బీజేవైఎం రాష్ట్ర నాయకులు పిన్నింటి నరేందర్ రెడ్డి, కటకం నరేష్, కడారి ఆంజనేయులు, మరి కొంతమంది ఉద్యమకారులు సంఘీభావం వ్యక్తం చేశారు.

# ముగిసిన గ్రామ మంచినీటి సహాయకుల శిక్షణ



దామరచర్ల, మేజర్‌న్యూస్ : గ్రామ మంచినీటి సహాయకులు త్రాగునీటి యొక్క ప్రాముఖ్యత మరియు కలుషిత నీరు త్రాగుట వలన మనకు సంబంధించి అనారోగ్య సమస్యల మీద శిక్షణ ఇవ్వటం జరిగింది. అదే విధంగా త్రాగునీరు కలుషితం కాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు క్లోరినేషన్ చేసే విధానము గురించి మరియు త్రాగునీటి నాణ్యత పరీక్షల గురించి క్షుణ్ణంగా వివరించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ఆర్‌డబ్ల్యూఎస్, డిఇఇ ఎం.వెంకట్ రెడ్డి మిషన్ భగీరథ డిఇఇ ఎం.డి.ముజాయిద్దీన్ అన్వర్ మండల ఏఇ వి.చిన్నినాయక్, ఏఇఇ వై.సుస్మిత, ఏఇఇ ఎస్.సింధు, ఏఇఇ ఆర్.దినేష్ కుమార్, నీటి నాణ్యత పరిశీలన కేంద్రం సిబ్బంది జి.క్రాంతి కుమార్, జి.మధు, వై.శ్రీనివాస్ మిషన్ భగీరథ హెల్పర్, గ్రామ మంచినీటి సహాయకులు పాల్గొనడం జరిగింది.

# అధికారులే మాకు న్యాయం చేయాలి

## సందీప్ కుమార్



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : తమకు రావలసిన రెండు ఎకరాల రెండు గుంటల భూమికి పాసు బుక్కులు ఇప్పించి యాదగిరిగుట్ట రెవెన్యూ అధికారులు తమకు తగిన విధంగా న్యాయం చేయాలని దండు సందీప్ కుమార్ అన్నారు. యాదగిరిగుట్ట మున్సిపల్ పరిధిలోని యాదగిరిపల్లి గ్రామంలో గల 152 సర్వే నెంబర్‌లోని భూమి వివాదంపై ఆయన శుక్రవారం యాదగిరిగుట్ట తహసిల్దార్ కార్యాలయానికి చేరుకొని తమ వద్ద ఉన్న డాక్యుమెంట్లను అధికారులకు సమర్పించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. తమ తల్లిగారైన విజయలక్ష్మి పేరున యాదగిరిపల్లి గ్రామంలో 152 సర్వే నెంబర్‌లో ఇంకా రెండు ఎకరాల రెండు గుంటల భూమి ఉందని, ఆ భూమి పాస్ పుస్తకాల కోసం తాము గత కొంతకాలంగా తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నామని అన్నారు. అధికారులు మారుతున్నారు. కానీ తాము పెట్టుకున్న దరఖాస్తుకు ఇప్పటివరకు స్పందన లేదని అన్నారు. 152 సర్వే నెంబర్ లో తమకు ఆరు ఎకరాల రెండు గుంటల భూమి ఉండేదని తెలిపారు. ఇందులో నాలుగు ఎకరాలు ఇతరులకు అమ్మకం చేశామని తెలిపారు. మిగిలిన రెండు ఎకరాల రెండు గుంటల భూమికి 2006 నుండి పాస్ బుక్ కోసం తాము అధికారులకు దరఖాస్తు చేస్తూనే ఉన్నామని అన్నారు. తమ భూమికి సంబంధించిన పహానిలు ఉన్నాయని, ధరణిలో తమ తల్లి అయిన దండు విజయలక్ష్మి పేరు వస్తుందని అన్నారు. ఈ భూమిని తాము ఆక్రమించుకోలేదని, తాము కొనుగోలు చేసిన భూమి అని స్పష్టం చేశారు. తాము గ్రామంలో భూమిని అక్రమంగా ఆక్రమించుకుంటున్నాము అని వస్తున్న ఆరోపణలకు వివరణ ఇచ్చేందుకు, తమ వద్ద ఉన్న డాక్యుమెంట్లు అధికారులకు సమర్పించేందుకు ఇక్కడికి వచ్చామని తెలిపారు. 152 సర్వే నెంబర్ లో పూర్తిగా పట్టా భూములు ఉన్నాయని, 153 సర్వే నెంబర్ లో ప్రభుత్వ భూములు ఉంటాయని తెలిపారు. గ్రామస్తులకు ఏమైనా రావాల్సిన భూములు ఉంటే 153 సర్వే నెంబర్‌లో ఉంటాయని వివరించారు. అధికారులు పూర్తిస్థాయిలో సర్వే నిర్వహించి న్యాయంగా తమకు దక్కాల్సిన రెండు ఎకరాల రెండు గుంటల భూమికి పాస్ బుక్ ఇవ్వాలని కోరుతున్నామన్నారు. తాము అక్రమంగా గ్రామస్తుల భూమిని ఆక్రమించుకుంటున్నామని వస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదని, తాము న్యాయంగా కొనుక్కున్న భూమికే పాస్ బుక్ తీసుకునేందుకు ప్రయత్నిస్తున్నామని అన్నారు. దీనికి సంబంధించిన పూర్తి డాక్యుమెంట్లు తమ వద్ద ఉన్నాయని వాటిని ఇప్పటికే అధికారులకు సమర్పించామన్నారు. దయచేసి అధికారులు పూర్తిస్థాయిలో సర్వే నిర్వహించి తమకు రావాల్సిన రెండు ఎకరాల రెండు గుంటల భూమికి పాస్ బుక్ ఇప్పించి న్యాయం చేయాలని దండు సందీప్ కుమార్ కోరారు.

# కష్టపడి చదివి అనుకున్న లక్ష్యాన్ని చేరిన సతీష్



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని చీదెళ్ళ గ్రామానికి చెందిన అత్యంత నిరుపేద, గీత కార్మిక కుటుంబానికి చెందిన గండు వెంకన్న యల్లమ్మల కుమారుడు గండు సతీష్ కష్టపడి చదివి అనుకున్న లక్ష్యాన్ని చేరుకున్నారు. కాగా సతీష్ గతంలో రెండుసార్లు కేంద్ర ప్రభుత్వ రైల్వే ఉద్యోగానికి ఎంపికై సత్తెనపల్లి సెక్షన్లోని అనుపాలెం గ్రామంలో రైల్వే గేట్ మెన్‌గా విధులు నిర్వర్తిస్తూ, తను చిన్ననాటి కోరిక ఉపాధ్యాయ వృత్తిని చేపట్టాలన్న కలను నిజం చేసుకోవడం కొరకు డీఎస్సీ ఉద్యోగానికి ప్రిపేర్ అయ్యి ఇటీవల విడుదలైన డిఎస్సీ ఎస్జిటి ఫలితాల్లో జిల్లాలో 88 ర్యాంక్ సాధించి మండల పరిధిలోని చిన్నసీతారాం తండాలోని ప్రాథమిక పాఠశాలలో సెకండరీ గ్రేడ్ టీచరుగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా సతీష్‌ను ప్రధానోపాధ్యాయులు శ్రీకాంత్, చీదేళ్ళ గ్రామానికి చెందిన సీనియర్ ఉపాధ్యాయుడు పరెడ్డి వీరారెడ్డి సన్మానించి మాట్లాడుతూ సతీష్ ని గ్రామంలోని నిరుద్యోగ యువత ఆదర్శంగా తీసుకొని ముందు,ముందు మరిన్ని ఉద్యోగాలు సాధించాలని, జీవితంలో ఉన్నత శిఖరాలని అధిరోహించాలని అన్నారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, విద్యావంతులు, సతీష్ కు అభినందనలు తెలిపారు. ఎక్కడో దూరంగా ఉండి రైల్వేలో ఉద్యోగం చేస్తున్న కొడుకు మండలంలోనే ఉపాధ్యాయునిగా చేరడంతో సతీష్, తల్లితండ్రులు గండు వెంకన్న యల్లమ్మల సంతోషానికి అవధులు లేకుండా పోయాయి.

# కుల గణనతోటే సామాజిక న్యాయం

## ధూళిపాళ ధనుంజయ నాయుడు



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : నరేంద్రమోదీ ప్రభుత్వం జనగణనలో కుల గణన చేపట్టి పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశ పెట్టేలా చర్యలు తీసుకోవాలని తద్వారా సామాజిక న్యాయం లభిస్తుందని బి.సి.హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ దేశంలో వెనుకబడిన తరగతి వర్గాలకు చెందిన ప్రజలు ఎక్కువ శాతంఉన్నారని,జనాభాలో వారి నిష్పత్తికి తగిన ప్రయోజనాలు అందక నిర్లక్ష్యానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బిసిలకు విద్యా, ఉద్యోగ, సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో సమానమైన వాటా ఇవ్వాలని అన్నారు. విద్యా ఉద్యోగాల్లో స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించడానికి అభ్యంతరాలు ఏమిటో చెప్పాలని కేంద్రాన్ని ప్రశ్నించారు. ఎస్సి, ఎస్టీల మాదిరిగానే చట్ట సభల్లో బిసిలకు కూడ రిజర్వేషన్లు కల్పించాలని, కులాల వారిగా జనాభా లెక్కలు లేక పోవడం వల్ల బిసిల సంక్షేమం వారి అభివృద్ధి కోసం ఉద్దేశించిన పథ కాల అమలు కూడా సరిగ్గా జరగలేదని అన్నారు. బిసి కుల గణన కోసం హక్కుల సాధన కోసం పాలకుల నిర్లక్ష్య వైఖరికి వ్యతిరేకంగా భవిష్యత్‌లో బలమైన బిసి ఉద్యమాన్ని నిర్మిస్తామని ధనుంజయ నాయుడు హెచ్చరించారు. కులంవారి జనగణ న చేయడం ద్వారా రిజర్వేషన్లపై ఉన్న 50% పరిమితి తొలగిస్తూ చట్టం చేయ వచ్చని కుల గ్రూపుల నుండి వస్తున్న ఏకపక్ష డిమాండ్లలను ప్రభుత్వాల చపలచిత్త నిర్ణయాలను విడ మరచిచూడడానికి కులం వారి డేటా ఎంతో అవసరం అని ఉజ్జాయింపు డేటాపై ప్రభుత్వాలుఆధారపడరాదని అభిప్రాయపడ్డారు. ఆయన వెంట బీసీ నాయకులు బొడ్డుపల్లి సుందరయ్య తునికి పాటి మల్లాచారి సురోజు సీతారాములు సీలోజు సురేంద్ర చారి, శ్రీను ఉన్నారు.

# పాతగుట్టలో లాడ్జి సీజ్ చేసిన పోలీసులు



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట మున్సిపల్ పరిధిలోని పాత గుట్టలో యాదాద్రి లాడ్జిని శుక్రవారం భువనగిరి ఆర్డిఓ ఉత్తర్వుల మేరకు సీజ్ చేసినట్లు పోలీసులు తెలిపారు గత నెల 26వ తేదీన తమకు అందిన ఫిర్యాదు మేరకు లాడ్జీలో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయని వచ్చిన ఫిర్యాదుల మేరకు విచారణ చేపట్టామని పోలీసులు తెలిపారు విచారణ చేసి కేసు నమోదు చేశామని చెప్పారు. శుక్రవారం భువనగిరి ఆర్డీవో ఉత్తర్వుల మేరకు ఇలాంటి సీజ్ చేసినట్లు వారు తెలిపారు.

# పోనుగోడు రిజర్వాయర్‌లో గుర్తు తెలియని మృతదేహం లభ్యం

గరిడేపల్లి, మేజర్‌న్యూస్ : మండలంలోని పొనుగోడు రిజర్వాయర్‌లో గుర్తుతెలియని మృతదేహం శుక్రవారం సాయంత్రం లభ్యమైంది పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మృతుడికి 25 నుంచి 30 సంవత్సరాల వయసు ఉంటుందని, కుడి చేతికి కుడి కాలికి రాగి కడియం ఉన్నదని ఎస్ఐ చలికంటి నరేష్ తెలిపారు. మృతదేహం వివరాలు తెలిసిన వాళ్లు గరిడేపల్లి పోలీస్ స్టేషన్‌కు 8712686053 నంబరును సంప్రదించగలరని తెలిపారు.

# గడ్డిపల్లి కేవీకేలో పట్టు రైతులకు నైపుణ్యత శిక్షణ కార్యక్రమం ప్రారంభం



గరిడేపల్లి, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేకంగా ఉమ్మడి నల్గొండ జిల్లాలో పట్టు పురుగుల పెంపకం చేపడుతున్న, సెరికల్చర్ పై ఆసక్తి గల రైతులకు కేవీకే గడ్డిపల్లిలో మూడు రోజుల నైపుణ్య శిక్షణ కార్యక్రమాన్ని కేంద్రియ పట్టు పరిశోధనా కేంద్రం, రీజినల్ రీసెర్చ్ సెంటర్, ములుగు వారి ఆర్థిక సహకారంతో నిర్వహిస్తున్నట్లు కేవీకే ఇంఛార్జి ప్రోగ్రాం కోఆర్డినేటర్ డి.నరేశ్ తెలిపారు. ఈ మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ఎ.ముత్యాలు, అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ సెరికల్చర్, రంగ రెడ్డి, సూర్యాపేట జిల్లా వారు ముఖ్య అతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించి రైతులనుద్దేశించి మాట్లాడుతూ ప్రత్యామ్నాయ పంట సాగు చేయడానికి మల్బరీ ఎంతో అనుకూలంగా ఉంటుందని, అధిక ఆదాయం పొందవచ్చునన్నారు. అలాగే పట్టు ఉత్పత్తి మార్కెటింగ్ అంశాల పై జిల్లాలోని ఎంపిక చేసిన రైతులకు కేవీకే ద్వారా నైపుణ్య శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని పట్టు రైతులకు ఉద్యాన పట్టు పరిశ్రమ శాఖ ద్వారా తగు సహకారం అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డా.వినోద్ యాదవ్, ప్రిన్సిపల్ సైంటిస్ట్ మాట్లాడుతూ మన దేశంలో పట్టు ఉత్పత్తి 39 వేల మెట్రిక్ టన్నులు మాత్రమే ఉత్పత్తి అయితే డిమాండ్ మాత్రం 65 వేల టన్నులు ఉన్నదని అన్నారు. కావున పట్టు పురుగుల సగు చేసుకున్నట్లైతే రైతులు అధిక లాభాలు పొందవచ్చు. ఈ కార్యక్రమంలో కేవీకే పట్టు పరిశ్రమ విభాగం శాస్త్రవేత్త డా.టి.మాధురి మాట్లాడుతూ పట్టు సాగులో చేపట్టవలసిన మెలకువల గురుంచి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో డా.ఉషా రాణి, డా.రాఘవేందర్ టెక్నికల్ ఆఫీసర్స్, కేవీకే శాస్త్రవేత్తలు డి.ఆదర్శ్, నరేశ్‌లతో పాటు 30 మంది రైతులు పాల్గొన్నారు.

# అధిక ధరలను అదుపు చేయటంలో ప్రభుత్వం విఫలం

## పాలడుగు నాగార్జున

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : ఇటీవల కాలంలో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు పెరుగుతున్న ధరలను అదుపు చేయడంలో విఫలం చెందుతున్నాయని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున అన్నారు. నల్లగొండ మండలం రసూల్ పురం గ్రామంలో సిపిఎం గ్రామ శాఖ సమావేశం దొండ కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా పాలడుగు నాగార్జున మాట్లాడుతూ కూరగాయల నిత్యవసరాలు ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయని అన్నారు ప్రభుత్వాలు కేవలం ఎన్నికల సందర్భంలో మాత్రమే ప్రజలకు సౌకర్యాలు కల్పిస్తామని ధరలను నియంత్రిస్తామని తెలిపారని కానీ ఎన్నికల అనంతరం పెరుగుతున్న ధరలను అదుపు చేయడంలో గాని పేదరికం నిర్మూలించడం కానీ తీవ్రంగా విఫలం చెందుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాల తీరు మారకపోతే ప్రజల నుండి తీవ్రమైన ఒత్తిడి వస్తుందని ఈ వ్యతిరేకతతో ప్రభుత్వాలు నష్టపోక తప్పదని అన్నారు గ్రామాలలో రోడ్ల సౌకర్యం కల్పించాలని వర్షాలకు గుంటలు పడి కనీసం నడిచే స్థితి లేదని అన్నారు వెంటనే నిధులు కేటాయించి గ్రామీణ ప్రాంత రోడ్లను మరమ్మత్తులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఐకెపి కేంద్రాలు ప్రారంభించడం సరిపోదని ధాన్యం కొనుగోలు చేయాలని నేటికీ ఒక్క గింజ కూడా కొనలేదని అన్నారు. పత్తికి మద్దతు ధర ఇవ్వాలని తడిసిన వరి పత్తిని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని అన్నారు. త్వరలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై ఉద్యమ పోరాటాలు నిర్వహించనున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి నలపరాజు సైదులు మండల కమిటీ సభ్యులు దొండ కృష్ణారెడ్డి గ్రామ కార్యదర్శి సైదులు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# సర్దార్ వల్లభాయ్ పటేల్ జాతీయ పురస్కారానికి ఎంపికైన మేరుగుమల్ల రాజ్



నకిరేకల్, మేజర్‌న్యూస్ : కేతేపల్లి మండలం తుంగతుర్తి గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త, ప్రాణ దాతలు ఫౌండేషన్ వ్యవస్థాపకులు మేరుగుమల్ల రాజ్ గత 4 సం.లలో 3000 మందికి రక్తం ఇప్పించి అలాగే తాను కూడా ఇప్పటికీ 22 సార్లు రక్తదానం చేయడముతో వీరి సేవలు గుర్తించి సర్దార్ వల్లభాయ్ పటేల్ జాతీయ పురస్కారానికి ఎంపికైనట్లు తెలిపారు. గురువారం కేతేపల్లిలో స్థానికంగా మాట్లాడుతు ఉమ్మడి నల్గొండ జిల్లా మరియు హైదరాబాద్ పట్టణ ప్రాంతములో ఎప్పుడు ఎక్కడ ఎవరికి రక్తం అవసరం ఉన్న గంటల వ్యవధిలోనే తన ప్రాణ దాతలు ఫౌండేషన్ సభ్యులు మరియు మిత్రుల సహాయముతో రక్తదానం చేయించడం అలాగే ప్రతి నెల ప్రతి గ్రూపు సభ్యులు తల 200 రూపాయలు జమ చేసి ప్రతి నెల ఒక నీరు పెద కుటుంబానికి వైద్య చికిత్స నిమిత్తం,నిత్యావసర వస్తువులు,బియ్యం ఇప్పించడం చేస్తుంటారు. సమాజం పట్ల అతని బాధ్యతకు, అంకితభావంతో చేస్తున్న పనికి గుర్తింపుగా ఈ అవార్డుకు ఎంపికైనట్లు సూర్యాపేట చెందిన హెూప్ స్వచ్ఛంధ సేవ సమితి సింధు ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షుడు దైద వెంకన్న అవార్డ్స్ కు ఎంపిక చేసినట్లు చరవాణిలో సమాచారం అందించాడని మేరుగుమల్ల రాజ్ తెలిపాడు.రెండు రోజులలో హైదరాబాదు లోని చిక్కడపల్లి త్యాగ రాజ గాన సభలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్,రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, బి సి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చేతుల మీదుగా అవార్డు అందజేయనున్నట్లు తెలిపారు.మిత్రుల సహాయ సహకారాలతో తాను సామాజిక కార్యక్రమాలను చేపడుతున్నాను అని ఈ అవార్డు వారికి అంకితం ఇస్తున్నానన్నారు. ఈ అవార్డుకు తనని ఎంపిక చేసిన హెూప్ స్వచ్ఛంధ సేవ సమితి అధ్యక్షుడు దైద వెంకన్నకి కృతజ్ఞతలు తెలుపుతున్నాను ఈ అవార్డు తో నాపై మరింత బాధ్యత పెరిగిందని,సామాజిక సేవకు మరింతగా కృషి చేస్తానన్నారు.

## పద్మావతి హాస్పిటల్ ఆధ్వర్యంలో

# చిన్న పిల్లలకు ఉచిత ఓపి

## ప్రజలకు అందుబాటులో 24 గంటల వైద్య సేవలు

చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం మాల్ మార్కెట్‌లోని పద్మావతి హాస్పిటల్‌లో చైర్మన్ వై.రాజవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో దీపావళి పండుగ సందర్భంగా చిన్న పిల్లలకు ఉచిత ఓపి నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అదేవిధంగా రక్త పరీక్షలపై 15శాతం, మందులపై 10 శాతం తగ్గింపు ఇస్తున్నట్లు మార్కెటింగ్ మేనేజర్ ఓంకార్ తెలిపారు. వెంకటేష్, హాస్పిటల్ నిర్వాహకులు, సిబ్బంది, మేనేజ్మెంట్ సభ్యులు తదితరులు ఉన్నారు.

# ఆన్‌లైన్ యాప్‌లలో పెట్టుబడులు పెట్టి ప్రజలు మోసపోవద్దు



మునగాల, మేజర్‌న్యూస్ : సామాజిక మాధ్యమాలలో రోజు రోజుకు విపరీతంగా పుట్టుకొస్తున్న ఆన్ లైన్ యాప్ లలో ప్రజలు పెట్టుబడులు పెట్టి మోసపోవద్దని ఎస్ఐ ప్రవీణ్ కుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తక్కువ పెట్టుబడికి ఎక్కువ డబ్బులు ఇస్తామని ఆశ చూపి ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. మునగాల మండల వ్యాప్తంగా ఆర్.జి.ఏ ఆన్ లైన్ యాప్‌లో ప్రజలు అప్పులు తెచ్చి మరీ పెట్టుబడులు పెట్టారని చివరకు పెట్టిన అసలు కూడా రాక ముందే యాప్ ను ఎత్తివేసారని దీనివలన మండల వ్యాప్తంగా ప్రజలు లక్షల రూపాయలు నష్టపోయారని అన్నారు. మధ్య తరగతి ప్రజలను టార్గెట్ చేసుకొని ఇలాంటి యాపులు పుట్టుకొస్తాయని ప్రజలు అత్యాశకు పోయి పెట్టుబడులు పెట్టి చివరకు నష్టపోతారని ఇలాంటి యాపుల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని అవసరమైతే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

# రైతులకు రైతు భరోసా డబ్బులను వెంటనే విడుదల చేయాలి

## – బట్టుపల్లి అనురాధ




భువనగిరి మేజర్‌న్యూస్ఃతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సంబందించిన రెండు పంటలకు ఇవ్వాలసిన రైతు భరోసా డబ్బులను నేటికి ఇవ్వలేదు అని ,వెంటనే నిధులను విడుదల చేయాలని సిపిఎం రాష్ట్ర కమీటి సభ్యురాలు బట్టుపల్లి అనురాధ డిమాండ్ చేసారు.జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గోని మాటలాడుతు ఈనె 27వ తేది ఆదివారం స్దానిక వెన్నల కళాశాలలో జరుగు భువనగిరి పట్టణ 13వ మహసభను జయప్రదం చేయాలని కోరారు.అనంతరం మాటలాడుతు గత ఎన్నికల సందర్భంగా తమ కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి వస్తే తాము ప్రజలకు ఆరు గ్యారంటి పధకాలను అమలు చేస్తామని చెప్పి నేటికి అమలు చేయడం లేదు అని అన్నారు.అదే విధంగా రైతు ప్రభుత్వం చెప్పుకునే కాంగ్రేస్ పార్టీ నేటికి రైతులకు రావలసిన రెండు రైతు భరోసా డబ్బులు నేటికి ఇవ్వలేదు అని అన్నారు.అదేవిదంగా కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం కూడ ఇచ్చిన హమీలను అమలు చేయడంలో విఫలం చెందినాయని తెల్పారు.రానున్న పార్లమెంట్ ఎన్నికలలో బిజెపి కి తగిన గుణపాఠం చెప్పుతారని అన్నారు.రానున్న మూడు సంవత్సరాలలో భువనగిరి పట్టణంలో సమగ్ర అభివృద్ధి కోసం ,పట్టణ ప్రజలు ఎదుర్కోంటున్న ఇండ్ల స్దలాల కోసం,ఉపాధి కోసం,ఉద్యమ కర్తవ్యాలను ఈ మహసభలో రూపోందిస్తామని తెల్పారు.ఈ కార్యక్రమములో పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ,పట్టణ కార్యవర్గ సభ్యులు బందెల ఎల్లయ్య,వనం రాజు,పట్టణ నాయకులు చింతల శివ,ఈర్ల రాహూల్ పాల్గోన్నారు.

# కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వచ్చాకనే మహిళలపై దాడులు

## – బట్టుపల్లి అనురాధ



భువనగిరి మేజర్‌న్యూస్ఃభారతదేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాతనే మహిళలపై దాడులు, హింసలు,పేదలకు కావలసిన నిత్యావసర సరుకులపై విపరీతమైన ధరలు పెరిగినాయని,యువతకు ఉద్యోగాలు ఇవ్వడంలో విఫలం అయినదని ఐద్వా రాష్ట్ర సహయ కార్యదర్శి బట్టుపల్లి అనురాధ అన్నారు.ఈనెల 21,22,23 తేదిలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం పట్టణంలో ఐద్వా 4వ రాష్ట్ర మహ సభలు నిర్వాహించారు.ఈ మహసభలలో ఐద్వా రాష్ట్ర మహసభలకు యాదాద్రిభువనగిరి జిల్లా నుండి బట్టుపల్లి అనురాధ,రాష్ట్ర సహయకార్యదర్శి అవ్వరు రామేశ్వరి, కల్లూరి నాగమణిని రాష్ట్ర కమీటి సభ్యులుగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా వీరు మాటలాడుతు జిల్లాలో సభ్యత్వ నమోదులను పెంచుకోవాలని, మహిళ హక్కుల సాధనకై గళం విప్పాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటి పధకాల అమలుకై పోరాడాలని, 33శాతం రిజర్వేషన్ వెంటనే అమలు జరిగే విధంగా చూడాలని అన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మండల అధ్యక్షుడు

మోతే, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని నామవరం గ్రామంలో కాంగ్రెస్ నాయకులు కొంపెల్లి మల్లయ్య కుమారుని వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన మోత మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మండల, గ్రామ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్మికులకు ఇచ్చిన హమీలను వెంటనే అములు చేయాలి

## – మాయ కృష్ణ



భువనగిరి మేజర్‌న్యూస్ఃరాష్ట్ర వ్యాప్తంగా మున్సిపాల్ కార్మికులు ఏళ్ల తరబడి అపరిష్రుతంగా ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతు మున్సిల్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు మాయ కృష్ణ ఆద్వర్యంలో భువనగిరి నుండి సుమారుగా 150 మంది కార్మికులు పీడిఎంఏ రాష్ట్ర కమీషనర్ కార్యలయం ముట్టడికి బయలుదేరినారు.ఈ సందర్బంగా మాయ కృష్ణ మాటలాడుతు ఎన్నికల ముందు కాంగ్రేస్ పార్టీ మున్సిపాల్ కార్మికుల సమస్యలను అధికారంలోకి వచ్చిన వెంటనే పరిష్రికిస్తామని చెపి 10 నెలలు గడుస్తున్న సమస్యలను పరిష్కరించడంలేదు అని తెల్పారు.కనీస వేతనం రూ॥26వేలు ఇవ్వాలని,పర్మినెంట్ చేయాలని కోరారు. ఈ ముట్టడి కార్యక్రమములో పాల్గోన్నవారు రామచందర్, కొండయ్య, శంకర్, బాబు, శాంతమ్మ,లక్ష్మీ,నరసమ్మ తదితరులు పాల్గోన్నారు.

# ఇటికాల పాపయ్యకు నివాళులర్పించిన లింగాల అశోక్ గౌడ్



భువనగిరి(అడ్డగూడూరు) మేజర్‌న్యూస్ఃఅడ్డగూడూరు మండల పరిదిలోని అజింపేట గ్రామములో 7వ వార్డు మాజీ వార్డు సభ్యులు ఇటికాల పాపయ్య మరణించడంతో విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ యువజన అధ్యక్షులు లింగాల అశోక్ గౌడ్‌తో పాటు పలువురు నాయకులు ఘనంగా నివాళ్ళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామార్శించినారు. ఈ కార్యక్రమములో బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కన్నెబోయిన ఎలంధర్ యాదవ్, మాజీ సర్పంచ్ బొమ్మగాని ప్రవళిక మల్లేష్ గౌడ్, ఎస్సీ సెల్ గ్రామ శాఖ అధ్యక్షులు ఇటికాల అంజయ్య, నాయకులు మాజీ ఉపసర్పంచ్ బుచ్చయ్య, లింగాల భూషాల గౌడ్, పోగుల శ్రీను, ఇటికాల శ్రీను, మంద కుమార్, దినేష్, పరుశరాములు, లింగాల మధు గౌడ్ తదితరులు పాల్గోన్నారు.

# పాఠశాలలను సమర్థవంతంగా నిర్వహించాలి

## – మండల విద్యాధికారి చత్రునాయక్

గరిడేపల్లి, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ పథకాలను వినియోగించుకుని పాఠశాలలను సమర్ధంగా నిర్వహించాలి మండల విద్యాధికారి చత్రు నాయక్ అన్నారు. మండలంలోని కట్టకొమ్ము తండ ప్రాథమిక పాఠశాలకు మంజూరైన వాటర్ ప్యూరి ఫైయర్, శానిటేషన్ సౌకర్యాలను శుక్రవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. సురక్షిత తాగునీటిని విద్యార్థుల అందించాలని ఆయన కోరారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించి పాఠశాలల అభివృద్ధికి పాటు పడాలని కోరారు. గ్రామ పెద్దలు బాణోతు వెంకన్న, ప్రధానోపాధ్యాయులు కె.శివయ్య, అంగన్ వాడి టీచర్ పద్మ, రాజమ్మ, ఉపేందర్, నరేష్, శిరీష తదితరులు పాల్గొన్నారు.

# కాటమయ్య కిట్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి



హాలియా, మేజర్‌న్యూస్ : హాలియా ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ నందు నాగార్జునసాగర్ నియోజకవర్గనికి చెందిన అర్హులైన గీత కార్మికులకు ఎక్సైజ్ స్టేషన్ హాలియా బీసీ కార్పొరేషన్ నల్గొండ వారి ఆధ్వర్యంలో కాటమయ్య కిట్లను పంపిణీ చేసిన నాగార్జునసాగర్ నియోజకవర్గ శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి. త్రిపురారం అనుముల నిడమనూరు తిరుమలగిరి సాగర్ గుర్రంపోడు మండలాలకు చెందిన దాదాపు 100 మంది గౌడ్స్‌కు ఎమ్మెల్యే చేతుల మీదుగా కాటమయ్య కిట్లను పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, చైర్మన్ అంకటి సత్యం, మండల పార్టీ అధ్యక్షుడు పొందూరు వెంకటరెడ్డి, హాలియా ఎక్సైజ్ సీఐ కల్పన, సిఐ సైదులు, జిల్లా నాయకులు నారాయణ గౌడ్, భాస్కర్‌నాయక్, వైస్ చైర్మన్ కాసాని చంద్రశేఖర్, పెల్లి ఆంజనేయులు, ఎస్సై సంపత్. ఎల్‌డిసి కిరణ్, నాగేందర్, రాములు, రహీం, వసంత, సుధాకర్, శ్రీను, అనిల్, నాగేశ్వరరావు, జానీ, నాగరాజు, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి సింగం రాము, అయ్యప్ప దేవుని పటాన్ని ఎమ్మెల్యేకు ఇవ్వడం జరిగినది. స్థానిక కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ చైర్మన్ శేఖర్ రెడ్డికి డీలర్ల సన్మానం



హాలియా, మేజర్‌న్యూస్ : నాగార్జునసాగర్ నియోజకవర్గం నూతనంగా ఎన్నికకాబడిన హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి వైస్ చైర్మన్ చంద్రశేఖర్‌లను హాలియా రేషన్ డీలర్స్ సంఘం కలిసి పూలమాల శాలువలతో ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో హాలియా మండల్ డీలర్ల అశోక్, శ్రీను, రాజా రమేష్, సైదులు, నామ లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్పలకు అన్నదానం

మునగాల, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని గ్రామ శివారులో ఉన్న అయ్యప్ప స్వామి దేవాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని కాంగ్రెస్ సీనియర్ నాయకులు నల్లపాటీ శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాతల సహకారంతో 41 రోజులు ఈ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్తీక మాసంలో అయ్యప్ప స్వాములకు అన్నదానం చేయడం ఎంతో పుణ్యమని ఈ అన్నదాన కార్యక్రమానికి దాతలు ముందుకు వచ్చి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మునగాల సొసైటీ చైర్మన్ కందిబండ సత్యనారాయణ, వంగవీటి గురుమూర్తి, పివిడి ప్రసాద్, శ్రీను స్వామి, సురేష్ స్వామి వెంకన్న స్వామి తదితరులు పాల్గొన్నారు.



# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

### కొడారి లత మల్లేష్



తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : తుర్కపల్లి మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన సోన్నాయిల గణేష్ గురువారం రాత్రి మాధపురం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో అక్కడికక్కడే మృతి చెందాడు.విషయం తెలుసుకున్న మల్కాపూర్ గ్రామానికి చెందిన కోడారి లత మల్లేష్ యాదవ్ మృతుని కుటుంబానికి తన ప్రగాఢ సాను భూతిని తెలియజేస్తూ, 20 వేల రూపాయలు ఆర్థిక సహాయంగా అందచేశారు. అతి చిన్నవయసులోనే గణేష్ మృత్యువాత పడటం బాధాకరమన్నారు. ఈ కార్యక్ర మంలో గ్రామస్థులు సోన్నాయిల శంకరయ్య, ఆకుల బాలయ్య, తోడేటి వెంకటేశం, గోనె మధు, ఆనంద్ చారి, పిడుగు శ్రీను, మేకల లావణ్య, సిద్ధయ్య సోన్నాయిల రఘు, నర్సయ్య, కర్ణాకర్, గోపి, ఉపేంద్ర, పెంటయ్య,గ్రామస్థులు పాల్గొన్నారు.

# పాఠశాలలు తనికి చేసిన యంఈఓ



పాలకవీడు మండలంలోని వివిధ పాఠశాలలను మండల విద్యాశాఖాధికారి ఇంజ మూరి కాటయ్య ఆకస్మికంగా సందర్శించారు...మీగడం పాడు తండా..రాఘవ పురం. హమ్మయ్యగూడెం ప్రాథమిక పాఠశాలను సందర్శించి ప్రధానోపాధ్యాయులు నుండి పాఠశాల విద్యార్థులు వివరాలను హాజరు శాతం. ఆధారంగా బోధనాభ్యసనకృత్యాల తీరును పరిశీలించారు. బోధనాభ్యసనకృత్యంలో ఉపాధ్యా యులు విద్యార్థులకుసులభతరంగా అర్థమయ్యే రీతిలో బోధించాలని సూచించా రు. ఉపాధ్యాయులను మధ్యాహ్న భోజనం మెనూగురించి అడిగి తెలుసుకున్నారు. పాఠశాలల అభివృద్ధికి చేపట్టిన అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో చేపట్టి న వివిధ పాఠశాలల అభివృద్ధి నిర్మాణ పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో మౌలిక సౌకర్యాలు కల్పించే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో చేపట్టిన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. 2024 డిఎస్సీలో ఎంపిక కాబడిన పాలకవీడు మండలానికి వివిధమండల పరిషత్ పాఠశాలలో 21 మంది నూతన ఉపాధ్యాయులు చేరటం జరిగిందని అదే విధంగా మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు అయిన పాలక వీడు జాన్ పహాడ్ బొత్తల పాలెం పాఠశాలలో ఒక్కొక్కరు చొప్పున మండల పరిధిలో మొత్తం24 మంది నూతన ఉపాధ్యాయులు విధుల్లో చేరారని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్యాపేట జిల్లాలో పాలక వీడు మండలం అగ్రభాగాన నిలిపేందుకు సమిష్టిగా కృషి చేస్తామని తెలిపారు.

### డబల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులైన

# పేదలను గుర్తించి వెంటనే పంపిణీ చేయాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి

నూతనకల్, మేజర్‌న్యూస్ : గత ప్రభుత్వం నిర్మించి నిర్లక్ష్యంగా పంపిణీ చేయకుండా ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులైన పేదలను గుర్తించి వెంటనే పంపిణీ చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి రాష్ట్ర ప్రభు




త్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాల యం ఆవరణంలో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో పాల్గొని మాట్లాడుతూ మండల పరిధిలోని చిల్పకుంట్లలో గత ప్రభుత్వం నిర్మించిన 32 డబల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే రాజకీయాలకతీతంగా పేద ప్రజలను గుర్తించి అర్హులైన పేదవారికి పంపిణీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇండ్ల పంపిణీలో జాప్యం చేస్తే సిపిఎం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో పేదలను గుర్తించి తామే పంపిణీ చేసి ఇండ్లలో నివాసం ఉంచుతామని, ప్రజా ప్రతినిధులను, అధికారులను హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లను అర్హులైన ప్రతి ఒక్కరికి ఇవ్వాలని, ఇంటి స్థలం లేని వారికి స్థలాన్ని కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎం జిల్లా కమిటీ కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరి రావు, జిల్లా కమిటీ సభ్యులు పులుసు సత్యం, మండల కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి, మండల కమిటీ సభ్యులు లింగయ్య, బత్తుల తిరుమలేష్, కూసు సైదులు, బొజ్జ విజయ్ కుమార్, సందీప్, కామ పరమేష్, బొల్లెద్దు ప్రసాద్ పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కొరకు మీట్ యువర్ యస్.పి

### చింతపల్లి పోలీస్ స్టేషన్‌లో

### జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ఐపిఎస్




చింతపల్లి, మేజర్‌న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కారం కొరకు ప్రజల వద్దకు వెళ్లి పరిష్కరించే దిశగా చింతపల్లి పోలీసు స్టేషన్లో బాధితుల యొక్క ఫిర్యాదులను పోలీ సు స్టేషన్లలోనే పరిశీలించి సత్వర న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు. శుక్రవారం చింతపల్లి పోలీస్ స్టేషన్ ఆవరణలో బాధితుల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. అధికారులకు పలు సూచనలు చేశారు.. చింతపల్లి మండల పరిధిలోని ప్రజలు తమ సమస్యలు ఎస్పీని స్వయంగా కలిసి దరఖాస్తులు అందజేశారు. ఈ కార్యక్ర మంలో దేవరకొండ డి.ఎస్.పి. గిరి, నాంపల్లి సిఐ. నవీన్ కుమార్, చింతపల్లి ఎస్సై బి.యాదయ్య తదితరులు ఉన్నారు.

# గాదరి కిషోర్ కుమార్‌ని విమర్శించే స్థాయి ప్యారాషూట్ బ్యాచ్‌కి లేదు



శాలిగౌరారం, మేజర్‌న్యూస్ : తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు డా.గాదరి కిషోర్ కుమార్‌ని విమర్శించే స్థాయి ప్యారాషూట్ బ్యాచ్‌కి లేదని టిఆర్ఎస్‌వి శాలిగౌరారం మండల అధ్యక్షుడు మహేశ్వరం వెంకన్న అన్నారు. శుక్రవారం విలేకర్లతో మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ కోసం ఉద్యమంలో వందల కేసులు పెట్టుకొని తనకంటూ పాత్ర పోషించి తుంగతుర్తి నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో రెండు సార్ల ఎమ్మెల్యేగా గెలిచి, అభివృద్ధికి నోచుకోని తుంగతుర్తి ప్రాంతాన్ని గడచిన పది సంవత్సరాల్లో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసినా ఘనత గాదరి కిషోర్ కుమార్‌దే నన్నారు. అమలు కానీ హామీలతో కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చి, అభివృద్ధి చేతకాక డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుందన్నారు. అధికారంలో ఏ పార్టీ ఉంటె అందులోకి పోయేవాళ్ళు కూడా సిగ్గులేకుండా గాదరి కిషోర్ కుమార్‌ని విమర్శిస్తున్నారు. మీ లాంటి దొంగలను ప్రజలు నమ్మరు స్థానిక ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీ తగిన బుద్ధి చెప్పుతారన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### సిఎస్ఏ మార్కెటింగ్ మేనేజర్ ఏ.శివ శంకర్



మునుగోడు, మేజర్‌న్యూస్ : ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సెంటర్ ఫర్ సస్టైనబుల్ అగ్రికల్చర్ (సిఎస్ఏ) మార్కెటింగ్ మేనేజర్ ఏ.శివశంకర్ అన్నారు. శుక్రవారం మండలంలోని సింగారం గ్రామంలో సంహిత రైతు ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సూచించిన విధంగా తేమ శాతం 18 కు మించకుండా చూసుకోవాలన్నారు.రైతులు ఎలాంటి తాలు మట్టి పిల్లలు లేకుండా ధాన్యాన్ని తీసుకువచ్చి సిబ్బందికి సహకరించాలని కోరారు. ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అమ్ముకొని ప్రభుత్వం మద్దతు ధర పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐబి ఎక్సర్ట్ ఒరుగంటి రామమూర్తి,సంహిత రైతు ఉత్పత్తిదారుల సంఘం సీఈవో కర్నాటి రాంబాబు, కొనుగోలు కేంద్రం ఇన్చార్జి కట్ట సుధీర్ రెడ్డి, ట్యాబ్ ఆపరేటర్ పగిల్ల స్వామి, పీఏసిఎస్ డైరెక్టర్ ఉప్పునూతల రమేష్,సింగారం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కుంభం చెన్నా రెడ్డి, సోమగోని రమేష్, దేప జాన్ రెడ్డి,కుంభం ప్రేమ్ సుందర్ రెడ్డి, కట్ట రామ్ రెడ్డి, దేప వెంకట్ రెడ్డి,కట్టుముల్ల వెంకట్ రెడ్డి,సోమగోని సంతోష, జిల్లా సుఖేందర్, రావుల మల్లేష్,కోడి యాదయ్య ,పాలకూరి రవి తదితరులు పాల్గొన్నారు.

# బీసీ సంక్షేమ సంఘం యువజన విభాగం అధ్యక్షుడిగా జానకి రామాచారి ఎన్నిక

గరిడేపల్లి, మేజర్‌న్యూస్ : గరిడేపల్లి యువజన విభాగం అధ్యక్షుడిగా ఎల్బీనగర్కు చెందిన తుంగతుర్తి జానకి రామాచారిని నియమిస్తున్నట్లు ఆ సంఘం సూర్యాపేట జిల్లా కమిటీ కన్వీనర్ ధూళిపాళ ధనుంజయ నాయుడు తెలియజేశారు. శుక్రవారం గరిడేపల్లిలో జరిగిన బీసీ సంక్షేమ సంఘం మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యువజన సమగ్ర యువజన విధానం ప్రకటించాలని, రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది పోస్టులు ఖాళీగా ఉన్నాయని వాటిని సత్వరమే పూర్తిచేసి కొంతమేరకైనా నిరుద్యోగ సమస్యలు తీర్చాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అనేకమంది బీసీ రుణాలకై దరఖాస్తు చేసుకునే ఉన్నారని వారందరికీ బ్యాంకులతో సంబంధం లేకుండా నేరుగా ప్రభుత్వమే రుణాలు అందించి యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలని,అలాగే ఎస్సీ,ఎస్ టి, బిసి, ఈబిసి మైనారిటీ విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేసి ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. తక్షణమే జీవో నెంబర్ 29ని రద్దు చేయాలని జనాభా దామాషా ప్రకారం ఉద్యోగాలలో రిజర్వేషన్ కల్పించాలని, ఇంజనీరింగ్ పీజీ డిగ్రీ తదితర కాలేజీ కోసం బీసీ విద్యార్థులకు ఫీజులు మంజూరు చేయాలని ఈ స్కీము 2008వ సంవత్సరంలో సంవత్సరంలో పెట్టినట్టుగా యధాతథంగా అమలు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన బీసీ సంక్షేమ సంఘం యువజన విభాగం గరిడేపల్లి మండల అధ్యక్షుడు జానకి రామాచారి మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన బీసీ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా కమిటీ కన్వీనర్ ధూళిపాళ ధనుంజయ నాయుడుకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బొడ్డుపల్లి సుందరయ్య తునికి పాటి మల్లాచారి తునికి పాటి జగన్నాథ చారి పాల్గొన్నారు.



సూర్య



# మాజీ ఎమ్మెల్యే కిశోర్ మాటలు అర్థరహితం



రామన్నపేట, మేజర్‌న్యూస్ : నల్లగొండలో జరిగిన మీడియా సమావేశంలో సీఎం రేవంనత్ రెడ్డి, నల్లగొండ జిల్లా అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి విమర్శించే అర్హత మాజీ ఎమ్మెల్యే గదారి కిషోర్‌కు లేదని తాను ఇష్టానుసారం మాట్లాడితే చూస్తూ ఊరుకోమని, మండల కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు గాదె శోభారాణి శుక్రవారం పత్రిక ప్రకటనలో హెచ్చరించారు. తెలంగాణ ఉద్యమంలో మంత్రి పదవిని సైతం లెక్కచేయకుండా రాజీనామా చేసిన ఉద్యమ నాయకుడు కోమటిరెడ్డి వెంకటరెడ్డిఅని ఆమె అన్నారు. అలాంటి నాయకుని పై అనుచిత వాక్యాలు చేయడం సిగ్గుచేటుఅని. కిషోర్ మాట్లాడే అసభ్యకరమైన భాషను మార్చుకోవాలని, మరోసారి ఇలాంటి భాషను మాట్లాడితే కాంగ్రెస్ కార్యకర్తలుగా చూస్తూ ఊరుకోబోమని తగిన విధంగా బుద్ధిచెబుతామన్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, జిల్లాలో జరుగుతున్న అభివృద్ధిని జీర్ణించుకోలేక అసత్య ఆరోపణలు చేయడ అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ తక్షణమే సీఎం రేవంత్ రెడ్డికి మంత్రి వెంకట్ రెడ్డికి క్షమాపణలు చెప్పాలని, గాదె శోభారాణి డిమాండ్ చేశారు.



***నకిరేకల్ :*** తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ నోరు అదుపులో పెట్టుకోవాలని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పై చేసిన అనుచిత వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకుని బహిరంగ క్షమాపణ చెప్పాలని రాష్ట్ర మహిళా సెక్రెటరీ జనరల్ గాజుల సుకన్య శ్రీనివాస్ డిమాండ్ చేశారు. కోమటిరెడ్డి బ్రదర్స్ అంటేనే రాష్ట్రంలో ఒక బ్రాండ్ అని, వారికి ఉన్న సేవా గుణం రాష్ట్రంలో ఎవ్వరికీ లేదు అని అన్నారు.తెలంగాణ ఉద్యమం సమయంలో తన మంత్రి పదవిని సైతం త్యజించిన వ్యక్తి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అని గుర్తుచేశారు.ఎంతో మంది పేద విద్యార్థుల చదువులకు సహాయ సహకారాలు అందించిన వ్యక్తి పై చిల్లర మాటలు మాట్లాడితే నాలుక చీరేస్తాం అని హెచ్చరించారు.పదేళ్ల నీవు ఎమ్మెల్యేగా ఉండి ఏ ఒక్క విద్యార్థికి ఐన సహాయ సహకారాలు గాని, ఆర్థిక సహాయం గాని అందించినావా అని ప్రశ్నించారు.దొంగ ఓట్లతో గెలిచి,నీవు ఎమ్మెల్యేగా గెలిచిన పది సంవత్సరాల్లో ఇసుక వ్యాపారంలో కొన్ని వందల కోట్లు దోచుకున్న నీవు మా కోమటిరెడ్డి బ్రదర్స్ గురించి మాట్లాడడం హాస్యాస్పదం అని విమర్శించారు. మా నాయకుడు గురించి తప్పుడు మాటలు మాట్లాడితే తగిన మూల్యం చెల్లించక తప్పదు అని, వెంటనే మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి బేషరతుగా బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# గ్రామాలలో పత్తి దళారుల హవా..!

## – తెరుచుకొని సీసీఐ కేంద్రాలు

## – మోసపోతున్న రైతులు

మర్రిగూడ, మేజర్‌న్యూస్ : మండలంలో సిసిఐ కేంద్రాలు ప్రారంభించకపోవడంతో ఇదే అదునుగా పత్తి దళారులు రైతు పంట వరకే నేరుగా వెళ్లి వారికి మాయమాటలు చెప్పి తక్కువ ధరకు కొనుగోలు చేసి ఎక్కువ మొత్తంలో సొమ్ము చేసుకుంటున్నారు. ఆరుగాలం కష్టపడి పంట పండించిన రైతులు పెట్టిన పెట్టుబడి వెళ్లక కూలి డబ్బులు ఇవ్వలేక అప్పుల పాలయ్యే పరిస్థితి నెలకొంది. సీసీఐ కేంద్రాలు ప్రారంభిస్తే ప్రభుత్వం చెల్లించే కనీస మద్దతు ధర 7500 వరకు క్వింటాకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది. అది జరగకపోవడంతో చిన్న సన్నకారు రైతులకు పత్తి నిల్వ ఉంచే ప్రదేశం లేక దళారులకు 6000 నుండి 6500 రూపాయలకే నష్టంతో విక్రయిస్తున్నట్లు సమాచారం. యరగండ్లపల్లి గ్రామంలో ఉన్న పత్తి మిల్లులో దళారులు పత్తిని తరలిస్తున్నట్లు తాజా సమాచారం. రైతులు పండించే పత్తికి వివిధ వంకలు పెడుతూ పత్తి మిల్లు యజమానులు రైతులను వెనక్కి పంపిస్తున్నట్లు రైతులు ఆరోపించారు. మండలంలో ఎక్కడికక్కడ ప్రైవేటు దళారులు రైతులను దోచుకుంటున్నారు ప్రభుత్వం వెంటనే స్పందించి సీసీఐ కేంద్రాలను ప్రారంభించి రైతులను ఆదుకోవాలని పలుకు డిమాండ్ చేస్తున్నారు.

### లెమెన్ ఇవాంజెలీకల్ పెలోషిఫ్ మినిస్ట్రీస్ వారి

# బ్యూటిఫుల్ బుక్స్ క్రైస్తవ పుస్తకం ప్రారంభోత్సవం

### రెవ. డా. యం.ప్రభుదాస్, బిషప్ సి. హెచ్. సాల్మన్ రాజు



చివ్వేంల, మేజర్‌న్యూస్ : లెమెన్ ఇవాంజెలీకల్ పెలోషిఫ్ మినిస్ట్రీస్ వారి బ్యూటిఫుల్ బుక్స్ క్రైస్తవ పుస్తకం ప్రారంభోత్సవం శుక్రవారం పబ్లిక్ క్లబ్ ఆడిటరియం జిల్లా కేంద్రంలో లెమెన్ ఇవాంజెలీకల్ పెలోషిఫ్ మినిస్ట్రీస్ వారి బ్యూటిఫుల్ బుక్స్ చెన్నై వారి క్రైస్తవ పుస్తక ప్రదర్శనను బ్రదర్ సూరపెల్లి డేవిడ్ మరియు ఎల్.ఈ.ఎఫ్ సహోదరులు ఏర్పాటు చేయగా నేడు ప్రారంభించిన రెవ డా.యం.ప్రభుదాస్ (సెంటినరి బాప్టిస్ట్ చర్చ్) బిషప్ సి. హెచ్. సాల్మన్ రాజు (మన్నా చర్చ్ ) రెవ. డా. పి. జాన్ మార్క్ (డబ్ల్యూ. యం.ఈ.చర్చ్) రెవ. మిట్టగడుపుల హోజర్య (స్మిర్ణ చర్చ్). ఈ సందర్భంగా సూర్యాపేట జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మాట్లాడుతూ ఈ నేల 25 నుండి 29 (శుక్రవారం నుండి మంగళవారం) వరకు ప్రతి రోజు ఉదయం 9 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు సూర్యాపేట జిల్లా పరిసర ప్రాంత ప్రజలకు అరుదైన అవకాశం మీ ఆధ్యాత్మిక అభివృద్ధికి సహాయకరమైనా వివిధ భాషలలో మరియు వివిధ ప్రతులలో బైబిల్ గ్రంథములు, కామెంట్రీలు, భక్తుల జీవిత చరిత్రలు, యవ్వనులకు, పిల్లలకు ఉపయోగకరైన బైబిల్ కథల పుస్తకములు, గిఫ్ట్స్, బైబిల్ కవర్స్ స్టిక్కర్స్, వాల్ టెక్స్ మొదలైనవి ప్రత్యేక తగ్గింపు ధరలకు లభిస్తాయని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట పట్టణ పాస్టర్స్ పెలోషిఫ్ అధ్యక్షులు పాస్టర్ ఇంజమూరి గాబ్రియేల్, సూర్యాపేట నియోజకవర్గ పెలోషిఫ్ అధ్యక్షులు రెవ. డా జలగం జేమ్స్, జిల్లా ఉపాధ్యక్షులు బిషప్ ముల్లంగి జాకబ్ రాజు,పాస్టర్ జె. రాజా బాబు,పాస్టర్ జె. వై. వి. రమేష్ బాబు,రెవ. డా. సాయిని జాకబ్, పాస్టర్ కరుణాకర్,పాస్టర్ నకిరేకంటి దేవదాస్, రెవ. డా. పంది మార్క్, చివ్వేంల మండల అధ్యక్షులు గుగులోత్ బాలాజీ నాయక్, దైద రవి కుమార్,రూరల్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఏర్పుల క్రిస్టోఫర్,పద్మారావు,పాస్టర్ దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

### అఖిల భారత చింతపల్లి మండల

# యాదవ సంఘం నూతన కమిటీ ఎన్నిక



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండల కేంద్రంలో తేదీ : 27 /10 /2024 ఆదివారం ఉదయం 10 గంటలకు చింతపల్లి మండల కేంద్రంలోని సాయిసు మంగళీ గార్డెన్లో చింతపల్లి మండల అఖిలభారత యాదవ సంఘం అధ్యక్షుని ఎన్నిక ఏర్పాటు చేయడం జరుగుతుందని చింతపల్లి మాజి జెడ్పిటిసి జంగిటి. నరసింహ యాదవ్ తెలిపారు. మండలంలోని గ్రామ గ్రామం నుండి భారీ సంఖ్య లో యాదవ సోదరులు తరలివచ్చి యాదవ సంఘం నూతన కమిటీని ఎన్నికను విజయవంతం చేయాల్సిందిగా కోరుతున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మర్ల. వెంకటయ్య యాదవ్,దాసరి. శ్రీనివాస్ యాదవ్, శివర్ల రమేష్ యాదవ్,,పల్ల. వెంకటయ్య యాదవ్,,గుణమోని .కొండల్ యాదవ్,దాసరి .నిరంజన్ యాదవ్, బి.రాములు యాదవ్,ముడిగా .వెంకటయ్య యాదవ్,దాసరి. రాజు యాదవ్, గంగల వెంకటయ్య యాదవ్,గొడుగు .శ్రీనివాస్ యాదవ్, మడమ్. వెంకటయ్య యాదవ్, శ్రీశైలం యాదవ్,బినమోని .సాయి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కాటన్ మిల్ ఓనర్లపై చర్యలు తీసుకోవాలి

### ఎస్పీకి ఫిర్యాదు చేసిన చింతపల్లి మండల రైతులు



చింతపల్లి, మేజన్యూస్ : చింతపల్లి మండలంలోని రైతులను ఇబ్బందికి గురిచేస్తున్న కాటన్ మిల్లు యజమానులపై, సీసీఐ పై చర్యలు తీసుకోవాలని చింతపల్లి భాజపా మండల అధ్యక్షుడు శివర్ల రమేష్, చింతపల్లి మండల రైతులు నల్గొండ జిల్లా ఎస్పీ. శరత్ చంద్ర పవార్‌కి చింతపల్లి పోలీస్ స్టేషన్లో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా చింతపల్లి భాజపా మండల అధ్యక్షుడు శివర్ల.రమేష్ యాదవ్ మాట్లాడుతూ పత్తి మిల్లి యజమానులు సీసీఐ వారితో కుమ్మక్కై రైతులను ఇబ్బంది గురి చేస్తున్నారని ,వెంటనే వీరి పై తగిన చర్య తీసుకోవాలని జిల్లా ఎస్పీని రైతులు కోరారు. చింతపల్లి మండల రైతులు ,భాజప నాయకులు తదితరులు ఉన్నారు.

# ఆన్లైన్ బెట్టింగ్‌తో పెనుముప్పు

### మండల కేంద్రంలో లక్షల్లో పెట్టుబడులు

### వర్తక వ్యాపారులు సైతం వెనక్కి తగ్గడం లేదు

### ఈజీ మనీకోసం అలవాటు పడి ప్రాణాల మీదికి తెచ్చుకుంటున్న యువత




మర్రిగూడ, మేజర్‌న్యూస్ : క్రికెట్ బెట్టింగ్, ఆన్లైన్ బెట్టింగ్ హైదరాబాద్ మెట్రోపాలిటన్ నగరాలకే పరిమితం అయ్యేది. స్మార్ట్ మొబైల్ వచ్చినప్పటినుండి ప్రపంచం అరచేతిలోకి మారిపోయింది. ఆన్లైన్ యాప్ లకు చెందిన కొన్ని సంస్థలు లోన్లు ఇవ్వడంతో యువత వ్యసనాలకు బానిసై చెడు మార్గంలోకి వెళ్తున్నారు. బెట్టింగ్ వ్యసనం కాస్త గ్రామ గ్రామాన పాకి మర్రిగూడ మండలాన్ని చుట్టుముట్టేసింది. ఈజీ మనీ కోసం అత్యాశ పడడం యువత జల్సాలకు అలవాటుపడి ఇటువంటి ఆన్లైన్ గేమ్స్‌లలో లక్షల్లో పెట్టుబడులు పెట్టి భారీగా నష్టాన్ని చవిచూస్తున్నారు. మండల కేంద్రానికి చెందిన ఒక వ్యక్తి ఆన్లైన్ కు చెందిన కొన్ని బ్యాంకుల వద్ద నుండి లక్షల రూపాయలు లోన్ తీసుకుని క్రికెట్ బెట్టింగ్, ఆన్లైన్లో గేములు ఆడి సుమారు 30 లక్షల రూపాయల వరకు అప్పు చేసినట్లు ప్రచారం జోరుగా నడుస్తోంది. మండల కేంద్రంలో కొందరు వర్తక వ్యాపారులు సైతం ఆన్లైన్ గేమ్ లో లక్షల రూపాయలు పెట్టి తమ దగ్గరికి వచ్చే యువతకు ఆన్లైన్ యాప్ లను పరిచయం చేస్తూ చెడు వ్యసనాలకు బానిసలు చేస్తున్నట్లు సమాచారం. ఇక ఆన్లైన్ గేమ్ ఆడి లక్షలు నష్టపోయిన యువత ఏం చేయాలో తెలియక సూసైడ్ చేసుకున్న ఉదాహరణలు ఉన్నాయి. ప్రస్తుతం మండలంలో నడుస్తున్న నయా ట్రెండ్ లక్ష రూపాయలకు రోజు మిత్తి 2,000 వసూలు చేస్తూ షూరిటీగా ఇంటి పత్రం తాకట్టు పెట్టుకుని బారు వడ్డీ చక్ర వడ్డీలను మించిపోయి అడ్డంగా వసూలు చేస్తున్నట్లు తాజా సమాచారం. ఈ బెల్టు మరి కూడా నుండి హైదరాబాద్ దాకా విస్తరించిందని సమాచారం. మితిమీరిన వ్యసనాలు, స్థాయికి మించి అప్పులు చేసి లక్షల రూపాయలు ఆన్లైన్లో పోగొట్టుకొని చివరికి డ్రగ్స్ కు బానిసలై కుటుంబాన్ని రోడ్డున పడేస్తున్నారు. దిక్కు తోచని స్థితిలో తల్లిదండ్రులు చేసేదేమి లేక ఇల్లు వాకిలి తాకట్టు పెడుతున్నట్లు గుసగుసలు గుంపుమంటున్నాయి. ఆన్లైన్ బెట్టింగ్ దందాలపై పోలీసు అధికారులు క్షేత్రస్థాయి నిఘ పెట్టి చెడు మార్గాలపై వెళ్తున్న యువతకు తగిన కౌన్సిలింగ్ ఇవ్వాల్సిందిగా మండల ప్రజలు కోరుతున్నారు.

సూర్య



# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : కుంటపల్లి గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహించ బడే వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శాసనసభ్యులుమందుల సామేలు శుక్రవారం ప్రారంభించినారు. ఈ సందర్భంగా అతడు మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి గింజను రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది. సన్నాలకు 500 రూపాయల బోనసును రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుంది అని అన్నారు. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రంలోని ధాన్యాన్ని అమ్ముకోవాలి అని దళారుల మాటలు నమ్మి రైతులు మోసపోవద్దు, రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రంలోని ధాన్యాన్ని అమ్ముకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు ఉంటే నేరుగా తమ దృష్టికి తీసుకురావాలని కోరినారు. ఈ కార్యక్రమంలో రైతులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

**చివ్వేంల :** నాణ్యమైన ధాన్యం తెచ్చి మద్దతు ధరను పొందాలని రైతులు దళారుల



చేతుల్లో మోసపోవద్దని డీపీఎం జి.రత్తయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రం లోని అక్కలదేవిగూడెం గ్రామంలో ఐకేపీ దాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. రైతులు ధాన్యాన్ని దళారీలకు విక్రయించి ధాన్యాన్ని ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు పొందాలని సూచించారు. ఎ గ్రేడ్ 2300. బి గ్రేడ్‌లో ఉన్న ధాన్యానికి 2020 రూపాయలు ప్రభుత్వ మద్దతు ధర ఇస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం సైదయ్య, ఏవో వెంకటేశ్వర్లు, సీసీ ఉపేందర్, విఒఎ ఝాన్సీ, ఎక్స్ సర్పంచ్ పుట్ట గురువేందర్, పంచాయతీ కార్యదర్శి మల్లయ్య, మహిళసంఘాల అధ్యక్షురాలు సైదమ్మ, కార్యదర్శి మాశ్రు, ఐకెపి కేంద్రాల నిర్వాహకులు, మహిళలు, రైతులు పాల్గొన్నారు.

# ప్రమాదాన్ని తలపిస్తున్న గుంట అధికారులు పట్టించుకోరూ

మునుగోడు, మేజర్‌న్యూస్ : నియోజకవర్గ కేంద్రమైన మునుగోడు మండల కేంద్రం లో ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో గుంట ప్రమాదాన్ని తలపిస్తుంది అని విమర్శలు వస్తున్నాయి. నిత్యం ప్రయాణికులు,అధికారులు సమయానుకూలంగా బస్ స్టాండ్ ఆవరణలోకి వెళ్లి ఆర్టీసీ బస్‌లో వారి గమ్య స్థానాలకు ప్రయాణం చేస్తుంటారు. కానీ అట్టి గుంటతో బస్ ఎక్కాలంటే ప్రయాణికులు భయ భ్రాంతులకు గురి అవుతున్నామని అవేదన వ్యక్తం చేస్తున్నారు. అదే విధంగా బస్ స్టాండ్ ఆవరణలోకి బస్ వెళ్లాలంటే నే బస్ డ్రైవర్‌లు జంకుతున్నారు. దీంతో కొన్ని సార్లు బస్‌లు బస్టాండ్ ఆవరణలోకి వెళ్లకుండా డైరెక్ట్‌గా వెళ్ళిపోతున్నాయని ప్రయాణికులు వాపోతున్నారు. దీంతో బస్టాండ్ ఆవరణలో బస్ కోసం ఎదురు చూసే ప్రయాణి కులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇకనైనా మండల అధికారులు, మేజర్ గ్రామ పంచాయతీ అధికారులు పట్టించుకోని అట్టి గుంటను పూడ్చి ప్రయాణికులు, అధికారుల ఇబ్బందులను తొలగించాలని వేడుకుంటున్నారు.



# పిట్టలగూడెంలోని ప్రాథమిక పాఠశాలకు గేటు బహుకరణ



గుర్రంపోడు, మేజర్‌న్యూస్ : పిట్టలగూడెం ప్రాథమిక పాఠశాలకు గేటు లేదని విషయాన్ని గ్రహించి తమ తల్లి తండ్రుల జ్ఞాపకార్ధంగా చింత రెడ్డి యాదగిరి రెడ్డి రంగమ్మ గుర్తుగా 30 వేల రూపాయలు పెట్టి వారి కూతురులైన యమునా, వనజ పాఠశాలకు గేటు బహూకరించడం జరిగింది. ఈ సందర్భంగా గేటు బహూకరించిన వారిని సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గేటు దాత అయినటువంటి శ్రీనివాస్ రెడ్డి యమునా, నర్సిరెడ్డి వనజ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహ, ప్రధానోపాధ్యాయులు యాదయ్య, కార్యదర్శి నోముల జగదీష్, ఎంఈఓ నోముల యాదగిరి, సంభావన సంఘం అధ్యక్షురాలు పూలే పద్మ, గ్రామ యువకులు పెరిక సుధాకర్ బొంగరాల రమేష్ మందడి శ్రీనివాస్ రెడ్డి, పూలే నరేష్, కట్ట రవి, జిల్లా రాంబాబు, బొమ్ము లింగస్వామి, పగడాల లవకుమారు, పెద్దలు విద్యార్థులు మొదలైన వారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రభుత్వాసుపత్రిలో త్వరలో డయాలసిస్ సేవలు

## ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి చొరవతో పనుల్లో వేగవంతం

## హాస్పిటల్‌ను సందర్శించిన మెడికల్ ప్రతినిధులు



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : ఎప్పటినుంచో ఎదురుచూస్తున్న డయాలసిస్ సేవలు ఇకమీదట మర్రిగూడ ప్రభుత్వ ఆసుపత్రిలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చొరవతో 15 రోజులలో 5 బెడ్ల సామర్థ్యం కలిగిన డయాలసిస్ 24 గంటల సేవలు అందుబాటులోకి రానున్నాయి. శుక్రవారం షాప్ మెడికల్స్ సంస్థకు చెందిన ప్రాజెక్ట్ మేనేజర్ ప్రభుత్వాసుపత్రిని సందర్శించారు. అనంతరం వైద్యాధికారి డాక్టర్ శంకర్ నాయక్ మాట్లాడుతూ డయాలసిస్‌తో బాధపడే వారు హైదరాబాద్, నల్గొండ, దేవరకొండ వంటి ప్రాంతాలకు వెళ్లకుండా 15 రోజుల తర్వాత మర్రిగూడ ప్రభుత్వ ఆసుపత్రిలోనే ఉచిత సేవలు అందుబాటులోకి రానున్నాయని తెలిపారు. ఈ మేరకు షాప్ మెడికల్ సంస్థ ప్రాజెక్ట్ మేనేజర్ అబ్దుల్ ఖాదర్ 8 సంవత్సరాల కాల పరిమితితో కూడిన అగ్రిమెంట్ కాపీని డాక్టర్ శంకర్‌నాయక్‌కు అందజేశారు. ఈ సమస్యతో బాధపడేవారు ప్రైవేట్ దావఖానాలో వేలకు వేలు డబ్బులు ఖర్చులు చేస్తూ అప్పుల పాలయ్యారు. నిరుపేద ప్రజలను దృష్టిలో పెట్టుకుని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మర్రిగూడ 30 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు డయాలసిస్ సెంటర్ మంజూరు చేయడం పట్ల మర్రిగూడతో పాటు నాంపల్లి, మాల్ ,చండూరు, మండలాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# బిఆర్‌ఎస్ కార్యకర్తకు 2లక్షలు చెక్కు అందజేత

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి నల్గొండ మండలం కాకుల కొండారం గ్రామానికి చెందిన కుడతల నరసింహ గత మార్చి నెలలో రోడ్డు ప్రమాదంలో మరణించడంతో బిఆర్‌ఎస్ పార్టీ తరఫున రెండు లక్షల ఇన్సూరెన్స్ చెక్కును కొడతల నరసింహ భార్య చంద్రకళకు అందజేశారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ పార్టీ సభ్యత్వం ఉండటంతో కేసిఆర్ ఏర్పాటు చేసిన ప్రమాద భీమాలో తమ కుటుంబం ఉండడంతో తమకు రెండు లక్షల రూపాయల ఇన్సూరెన్స్ చెక్కును అందజేసి తమ కుటుంబాన్ని ఆదుకున్నారని, ఇందువల్ల తమకు ఎంతో మేలు కలుగుతుందని ఇందుకు సహకరించిన మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డికి, బిఆర్‌ఎస్ పార్టీ అధినేత కేసిఆర్‌కి తాము రుణపడి ఉంటామని వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# నవంబర్ 3న ధర్మ సమాజ్ పార్టీ మహా సమ్మేళనం విజయవంతం చేయాలి

## జిల్లా అధ్యక్షులు పి.శ్రీనివాస్



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : నల్లగొండ జిల్లా పట్టణ కేంద్రంలో ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో నవంబర్ 3న కార్యకర్తల మహా సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని కరపత్రాలను విడుదల చేసారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పోట్టిపాక శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 90% శాతం బీసీ, ఎస్సీ, ఎస్టీ పీడిత ప్రజల ఆత్మగౌరవం, అధికారం కోసం అగ్రకుల భూస్వామ్య వ్యవస్థ పై తిరుగుబాటు చేయడానికి 2023 మార్చి 15వ తేదిన ధర్మ సమాజ్ పార్టీ ఆవిర్భవించిందని తెలిపారు. ఇప్పటికీ అణగారిన వర్గాల ప్రజలకు విద్య, వైద్యం, ఉపాధి, భూమి, ఇల్లు అనే మౌలిక అంశాలు ఎక్కడ అందడం లేదన్నారు. అణగారిన వర్గాల జీవితాలు మార్చడానికి ధర్మ సమాజ్ పార్టీ అనే రాజకీయ వేదిక ఏర్పడిందని తెలిపారు. పార్టీ నిర్మాణం సమీక్ష భవిష్యత్తు కార్యచరణ కోసం ధర్మ సమాజ్ పార్టీ మహా సమ్మేళనాన్ని నిర్వహించబోతుందని, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కార్యకర్తలు విధిగా కార్యక్రమానికి హాజరుకావాలని పిలుపునిచ్చారు. మహా సమ్మేళనం అనంతరం భారీ సమాజిక పోరాటానికి పార్టీ సిద్ధమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు వెంకన్న శంకర్ జగన్ గిరి వినోద్ మండల అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలను శుభ్రంగా ఉంచుకోవాలి

శాలిగౌరారం, మేజర్‌న్యూస్ : గ్రామాలను శుభ్రంగా ఉంచుకోవాలని,రోగాల బారిన పడవద్దని మండల స్పెషల్ ఆఫీసర్, జిల్లా మత్స్యశాఖ అధికారి చరిత చూచించారు. మండలంలోని రామగిరి గ్రామాన్ని ఆమె శుక్రవారం పరిశీంచారు. గ్రామములోని అవెన్యూ ప్లాంటేషన్, అంగన్వాడీ కేంద్రం సందర్శించారు. వైకుంఠం ధామం, కంపోస్ట్ షెడ్, పల్లె ప్రకృతి వనంను సందర్శించి తడి చెత్త, పొడి చెత్త వేరు చేసే విధానాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి గార్లపాటి జ్యోతి, మండల పంచాయతీ అధికారి అల్లూరి పద్మ, ఉపాది హమీ ఏపీవో జంగమ్మ, ఇసి వెంకటాచారి, కార్యదర్శి పరమేష్ పాల్గొన్నారు.

# సత్తయ్య మృతికి సిపిఎం సంతాపం

మోత్కూర్, మేజర్‌న్యూస్ : మోత్కూర్ మండలంలోని ముషిపట్ల గ్రామానికి చెందిన సీనియర్ వామపక్ష వాది నేర్లకంటి సత్తయ్య మృతికి సిపిఎం మండల కమిటీ సభ్యులు సంతాపం ప్రకటించారు. ఆయన మృతదేహంపై పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. అనంతరం సిపిఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు మాట్లాడుతూ చిన్నప్పటి నుండి వామపక్ష బావాలు కలిగిన ఆయన ఎర్ర జెండా ఉద్యమాలలో చురుకుగా పాల్గొనే వారని, ఎన్నో ఒడుదొడుకులు వచ్చిన ధైర్యంగా నిలిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ రైతు సంఘం నాయకులు పైళ్ల యాదిరెడ్డి, పైళ్ల రాంరెడ్డి, దడిపల్లి ప్రభాకర్, పాటి శ్రీనివాస రెడ్డి, పానుగుల రమేష్, మాంద్ర చంద్రయ్య, ఎన్నం వెంకట్ రెడ్డి, మెందు శేఖర్ రెడ్డి పాల్గొన్నారు.



సూర్య



## ఆండాళ్ అమ్మవారి ఊంజల్ సేవా ఉత్సవం



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : ప్రముఖ పుణ్యక్షేత్రంలో యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం శుక్రవారం ఆలయంలో నిత్య పూజలతో పాటు సంప్రదాయ పర్వాలు నిర్వహించారు. గర్భాలయంలో స్వయంభులకు ఆస్థాన పరంగా పూజించిన తదుపరి సాయంత్రం వేళ ఆండాళ్ అమ్మవారి ప్రత్యేక అలంకరణలతో తీర్చిదిద్ది ఉంజల్ సేవా ఉత్సవాన్ని చేపట్టారు. ముత్యాల పల్లకి పై అలంకృత అయిన అమ్మవారిని ఆరాధిస్తూ పూజారులు హారతి నివేదించారు. ఆస్థాన విద్వాం సులు సన్నాయి రాగాలు డోలు వాయిద్యాలు మేళతాళాల తో సంకీర్తనలు పలికించి అమ్మవారికి నివేదన సమర్పించారు. ప్రధాన ఆలయంలో శుక్రవారం పురస్కరిం చుకొని ఆండాళ్ అమ్మవారి ఉంజల్ సేవ మహోత్సవం ఆలయ అర్చకులు నిర్వహించారు. శుక్రవారం వివిధ విభాగాల నుండి. 9,55,518 ఆదాయం సమకూరిందని ఆలయ అధికారులు తెలిపారు.

## రైతులను పరామర్శించిన ఎమ్మెల్యే



దామరచర్ల, మేజర్‌న్యూస్ : దామరచర్ల, మిర్యాలగూడ మండలాల్లో అకాల వర్షాల కారణంగా జరిగి వరి పంట నష్టం.. కన్నీరు పెట్టుకుంటున్న రైతులను పరామ ర్శించి పంట పొలాలను వ్యవసాయ అధికారులతో కలసి సందర్శించిన మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, అధికారులకు, ప్రభుత్వానికి తెలియజేసి నష్టపోయిన ప్రతీ రైతుకి తగిన నష్టపరిహారం అందేలా చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ఎవ్వరూ అధైర్య పడకండి ఇది రైతు ప్రభుత్వం అన్నం పెట్టే రైతన్నను మేము ఎప్పుడూ అండగా నిలబడతాము అని అన్నారు. ఎమ్మెల్యే పర్యటనతో హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు గ్రామస్థులు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## పాఠశాల సిబ్బందిని అభినందించిన అదనపు కలెక్టర్

భువనగిరికలెక్టరేట్ మేజర్‌న్యూస్ఃవిద్యార్థులకు అరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పిండంతో పాటు మంచి విద్యను కూడ అందించాలని స్దానిక సంస్దల అదనపు కలెక్టర్ గంగాధర్ అన్నారు.శుక్రవారం మోటకొండూరు మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిభా పూలే బి.సి రెసిడెన్షియల్ పాఠశాలను ఆకస్మీకంగా తనిఖి చేశారు.విద్యార్దులకు అందిస్తున్న భోజన వసతి సదుపాయాలను,విధ్యాభోదన, మోనూ తదితర విషయాలను పాఠశాల ప్రిన్సిపాల్‌ను అడిగి తెలుసుకున్నారు. తరగతి గదులకు పోయి విద్యార్దుల చదువు తీరును పరిశీలించారు.వంట గదిని తనిఖి చేసి తగిన జాగ్రత్తలను పాటించాలని సూచించారు.ప్రభుత్వం అందించిన పాఠ్యపుస్తకాలను ,నోట్ పుస్తకాలను పరిశీలించారు.కిచెన్,డైనింగ్ హల్ తదితర వాటిని పరిశీలించారు.గత సంవత్స విద్యార్దులు మెరుగైన ఉత్తీర్ణత శాతం పోందించందుకు అభినందించారు.ఈ కార్యక్రమములో జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి యాదయ్య,కళాశాల ప్రిన్సిపల్ జ్యోతి, ఉపాద్యాయులు పాల్గోన్నారు.



## సేవాలాల్ మహరాజ్ ఆలయ నిర్మాణానికి ప్రతిఒక్కరు సహకరించాలి

### ఇస్లావత్ రాంచందర్ నాయక్



నాగార్జునసాగర్, మేజర్‌న్యూస్ : నాగార్జునసాగర్ హిల్ కాలనీలో నూతనంగా నిర్మించనున్న గిరిజనుల ఆరాధ్యుడు సంత్ సేవాలాల్ మహారాజ్ ఆలయ నిర్మాణానికి ప్రతి ఒక్కరు సహకరించాలని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఇస్లావత్ రామచందర్ నాయక్ కోరారు. శుక్రవారం నాగార్జునసాగర్ నియోజకవర్గ ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం అధ్యక్షులు భాస్కర్ నాయక్ అధ్యక్షతన హిల్ కాలనీలోని యూత్ హాస్టల్‌లో సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ సంత్ సేవలాల్ మహరాజ్ నూతన ఆలయ నిర్మాణానికి, అదేవిధంగా బంజారా భవన్ పున నిర్మాణానికి గిరిజన సోదరులు సహకరించాలని కోరారు.అనంతరం ఆలయ నిర్మాణం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో అన్ని మండలాల ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం అధ్యక్షులు, బంజారా సహోదరులు నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ



చివ్వేంల, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని బండమీద చందుపట్ల గ్రామంలోని ప్రభుత్వ ప్రాధమిక మరియు ఉన్నత పాఠశాలల విద్యార్థిని విద్యార్థులకు కస్తూరి ఫౌండేషన్ సహకారంతో తెలంగాణ యువజన సంఘము ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులకు నోట్ బుక్స్, గ్రామర్ బుక్స్, డిక్షనరీలు, జామెట్రి బాక్స్ లు, మహనీయుల చిత్ర పటాలు, టీచర్ బ్యాగ్స్ అందచేశారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిదిగా తెలంగాణ యువజన సంఘము రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల మధు, కస్తూరి ఫౌండేషన్ ప్రతినిధులు రామకృష్ణ, మహేష్ హాజరై మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు అని, భవిష్యత్తు భారత దేశం తరగతి గది లోనే నిర్మాణం అవుతుందని, విద్యార్థులు చదివు ని ఇష్టపడి చదవాలని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కస్తూరి ఫౌండేషన్, తెలంగాణ యువజన సంఘము ఎల్ల వెళ్లాలా సహాయం అందేంచెందుకు సిద్ధంగా ఉంటుంది అని ఈ సందర్బంగా తెలియ జేసారు. ఈ కార్యక్రమంలో మండల తెలంగాణ యువజన సంఘము అధ్యక్షులు చెరుకు నగేష్,గౌరవ సలహాదారు గుద్దేటి చిన్న వెంకన్న, భూక్యా వెంకన్న, మరియు యువజన విభాగం నుండి కోడి రవి,గుద్దేటి మధుసూదన్, శిగ నాగరాజు, కోడి లక్ష్మణ్,కెసిఆర్ బయ్యా, ముక్కంటి,మల్లేష్, పాఠశాలల ఉపాధ్యాయులు గురుమూర్తి, రామ్మూర్తి, అరుణ శ్రీ, యాదయ్య, పాఠశాలల సిబ్బంది పాల్గొన్నారు.

## పెండ్లిపాకలలో పర్యటించిన ట్రైనీ కలెక్టర్లు

కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : గురువారం కొండమల్లేపల్లి మండలంలోని పెండ్లి పాకల గ్రామంలో ట్రైనీ కలెక్టర్లు పర్యటించడం జరిగింది.గ్రామంలోని పలు అభి వృద్ధి పనులను వారు పరిశీలించారు. గ్రామల్లో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల గురించి ట్రైనీ కలెక్టర్లకు కొండమల్లేపల్లి మాజీ ఎంపీపీ దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో పిడి శేఖర్ రెడ్డి, ఎంపీడీవో బాలరాజు రెడ్డి మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



### భక్త ఆంజినేయ సంస్థ ఆధ్వర్యంలో

## పెన్నులు, పెన్సిల్ పంపిణీ

### రుద్రాక్షి నరసింహ



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : శ్రీ భక్తాంజనేయ స్వామి సేవా సంస్థ ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా కేంద్రంలోని మర్రిగూడ అంగన్వాడి సెంటర్ టూలో శుక్రవారం బాల బాలికలకు పెన్నులు పెన్సిళ్లు నోట్ బుక్స్ పలకలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ భక్తాంజనేయ స్వామి సేవా సంస్థ అధ్యక్షుడు తెలంగాణ బ్రాహ్మణ సేవాసమితి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు సిరి ప్రగడ శ్రీనివాస శర్మ, ముఖ్య సలహాదారులు తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు రుద్రాక్షి నరసింహ, రాష్ట్ర నాయకులు వెలుగు శంకర్, జిల్లా నాయకులు కామాల రాములు జిల్లా నాయకులు సుల్తాన్‌పురం మాజీ ఉపసర్పంచ్ నగేష్, అంగన్వాడి టీచర్, ఆయాలు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రీశుడి సేవలో మంత్రి సతీమణి కోమటిరెడ్డి సబిత



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖామాత్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సతీమణి కోమటిరెడ్డి సబితారెడ్డి యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్నారు. శుక్రవారం కుటుంబ సభ్యులతో స్వామి వారిని దర్శించుకునేందుకు ఆలయానికి వచ్చిన కోమటిరెడ్డి సబితారెడ్డి. ప్రధాన ఆలయంలోని శ్రీలక్ష్మీనరసింహ స్వామివారిని, అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ అర్చకులు వేదాశీర్వచనం అందించగా ఆలయ ఈఓ భాస్కర్ రావు స్వామివారి తీర్థప్రసాదాలను అందించారు.

### పిట్టలగూడెం గ్రామపంచాయతీలో

## జిల్లా అధికారి తనిఖీలు

గుర్రంపోడు, మేజర్‌న్యూస్ : పిట్టలగూడెం గ్రామపంచాయతీని ఎంఎస్ఓ వెంకటేశ్వర్ తనిఖీలు చేశారు. గ్రామంలోని పాఠశాలను మైనార్టీ కళాశాలను, స్మశాన వాటిక డంప్యాడ్ పల్లె ప్రకృతి వనము, ఐకెపి సెంటర్లను తనిఖీలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మంజుల, ఎంపీఓ సుమలత, కార్యదర్శి జగదీశ్వర్, శ్రీనివాస్ రావు, పిట్టలగూడెం కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు మరెడి లక్ష్మారెడ్డి, గ్రామ ప్రజలు, రైతులు పాల్గొన్నారు.

